కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక


హైదరాబాద్ : శనివారం, 13 జూలై 2024

సంపుటి: 14, సంచిక: 99, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

### కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ జూలై 12(నిఘా న్యూస్):** రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో నేరుగా కలిసిన ఎమ్మెల్యే కాంగ్రెస్ ప్రకాశ గౌడ్ పార్టీలో చేరారు. శుక్రవారం ప్రకాష్ గౌడ్ అనుచరులతో పాటు మునిసిపల్ చైర్మన్, కార్పొరేటర్లు, ఎంపీపీలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి *మిగతా2లో..*

## నదిలో కొట్టుకు పోయిన 65 మంది..!

02

### నేపాల్‌లో రెండు బస్సులపై విరిగిపడ్డ కొండచరియలు






## బిజెపిలో సామాన్య కార్యకర్తకూ...

# ముఖ్యమంత్రి అవకాశం

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి పంపిస్తున్న కెసిఆర్ : బండి



తెలంగాణను దోపిడీ చేసి ఢిల్లీ పెద్దలకు సూట్ కేసులు పంపుతున్నారు

గాంధీ భవన్‌కు తెలంగాణ భవన్‌కు తేడా లేదు

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

బిజెపి మాత్రమే అమరుల ఆకాంక్షలను నెరవేరుస్తుంది

ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలమైంది

పదేళ్లు పాలించిన భారాస ఒక్క ఎంపీ సీటు గెలవలేదు

ఫిరాయింపుల విషయంలో కేసీఆర్ తరహాలోనే కాంగ్రెస్ వెళ్తోంది

భాజాపా కార్యవర్గ సమావేశంలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్ జూలై12(నిఘా న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రిగా బిజెపి నుండి రానున్న ఎన్నికల్లో సామాన్య కార్యకర్తను ఎంపిక చేస్తామని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పేర్కొన్నారు. శంషాబాద్ లో నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేను చెప్పేది రాసి పెట్టుకోండి, బిజెపి పోస్టర్లు అంటించిన కిందిస్థాయి కార్యకర్తలకు సైతం ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఒక్క బీజేపీలోనే ఉందని ఆయన ప్రకటించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ లోకి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను కెసిఆర్ దగ్గరుండి పంపిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్‌తో బిజెపి *మిగతా2లో..*



## త్వరలో కాంగ్రెస్‌లో...

# బిఆర్ఎస్ ఎల్పి విలీనం

వేల కోట్లు దోచుకున్న కేటీఆర్ బినామీలు

త్వరలో ఆధారాలను వెల్లడిస్తాను

పురుగుల కంటే హీనంగా బిఆర్ఎస్ లో ఎమ్మెల్యేలు

విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్‌లో చేరుతున్నారు

ఆ పార్టీలో ఇక మిగిలేది నలుగురు మాత్రమే

ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు



*హైదరాబాద్ జూలై 12(నిఘా న్యూస్): త్వరలో బీఆర్ఎస్ఎల్పీ.. కాంగ్రెస్‌లో విలీనం కాబోతోందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అహంకార పూరిత, నిరంకుశ విధానాలతో నడిచే బిఆర్ఎస్ పార్టీకి మనుగడ లేదని, అందులో ఉన్న వారెవరూ అక్కడే ఉండాలనుకోవడం లేదని అన్నారు. అందుకే స్వేచ్ఛ కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నారని అన్నారు. శుక్రవారం నాడు ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో హిమాయత్ నగర్ డివిజన్‌కు సంబంధించిన కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిగతా2లో..*

## రఘురామ కస్టోడియల్ టార్చర్...

# ఏ3గా జగన్

ఎంపిగా ఉన్నప్పుడు హత్యాయత్నం చేసినట్లు ఎమ్మెల్యే ఫిర్యాదు

రఘురామ ఫిర్యాదుపై గుంటూరులో కేసు నమోదు



*గుంటూరు జూలై 12(నిఘా న్యూస్):* మాజీ సీఎం జగన్, ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సహా పలువురిపై కేసు నమోద్కెంది. తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు ఫిర్యాదు మేరకు గుంటూరులోని నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రాజద్రోహం చట్టం కింద తనను అరెస్టు చేసి వేధించారని రఘురామ పేర్కొన్నారు. మాజీ సీఎం జగన్‌తో పాటు అప్పటి సీఐడీ డీజీ పీవీ సునీల్ కుమార్, మరికొందరు అధికారులపై ఫిర్యాదు చేశారు. కస్టడీకి తీసుకున్న సమయంలో *మిగతా2లో..*

## కొత్త ఎమ్మెల్యేలకు శిక్షణ

వెంకయ్యనాయుడు ప్రసంగాలు వింటే ఎదుగుతారు

స్పీకర్ అయ్యన్న పాత్రుడు

రుషికొండలో వెంకయ్య నాయుడుతో ఆత్మీయ సమావేశం



*విశాఖపట్నం జూలై 12(నిఘా న్యూస్): కొత్తగా 88 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అడుగుపెట్టారని ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. అసెంబ్లీ వ్యవహారాలపై వారికి తగిన పరిజ్ఞానం అవరమని అన్నారు. కొత్త ఎమ్మెల్యేలు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ప్రసంగాలు మిగతా2లో..*



## గుంతలను సైతం

# పూడ్చలేని జగన్

ఎపిలో ఇక రోడ్లకు మహర్దశ

అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి జూలై 12(నిఘా న్యూస్):** రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లను బాగుచేసే పక్రియ ప్రారంభించాలని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రహదారులు భవనాల శాఖపై ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం సవిరీక్ష నిర్వహించారు. రోడ్ల నిర్మాణం, పరిస్థితిపై ఆరా తీశారు. జగన్ ప్రభుత్వంలో కనీసం గుంతలు కూడా పూడ్చలేదని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని, గత ప్రభుత్వ తీరుతో ఇప్పుడెవరూ ముందుకు రావడం లేదని అధికారులు వివరించారు. గుంతలు పూడ్చేందుకు *మిగతా2లో..*

## ఈ నెల 16న...

# కలెక్టర్లు ఎస్పీలతో రేవంత్ భేటీ

ప్రజాపాలనకు తొలి ప్రాధాన్యత.. ధరణిపైనా చర్చ

లా అండ్ ఆర్డర్, డ్రగ్స్ అరికట్టడంపై డిస్కషన్

విద్య, వైద్యం, వ్యవసాయానికీ ప్రాధాన్యం

వన మహోత్సవం, మహిళాశక్తి క్యాంటీన్ల ఏర్పాటు



**హైదరాబాద్ జూలై 12(నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 16న సచివాలయంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి తొమ్మిది అంశాలతో కూడిన ఎజెండా ఖరారయ్యింది. 24 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ సమావేశాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. తొమ్మిది అంశాలే ఎజెండాగా నిర్వహించబోయే ఈ సమావేశంలో క్షేత్ర స్థాయి పరిస్థితులపై కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం ఆరా తీయనున్నారు. ఇందులో ప్రజాపాలన దరఖాస్తుల గ్రౌండిరగ్, అమలు ప్రస్తుత పరిస్తితిపై చర్చించనున్నారు. దీంతో పాటు *మిగతా2లో..*

## ఏటా జూన్ 25న...

# సంవిధాన్ హత్యా దివస్

ఎక్స్ వేదికగా హోంమంత్రి అమిత్ షా ప్రకటన



*న్యూఢిల్లీ జూలై 12(నిఘా న్యూస్): కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దాదాపు 50ఏళ్ల క్రితం దేశంలో అత్యయిక స్థితిని విధించిన జూన్ 25వ తేదీని 'రాజ్యాంగ హత్యా దినం'గా ప్రకటించింది. ఈ మేరకు కేంద్రం శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని హోం మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా వెల్లడిరచారు. 1975 జూన్ 25న అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ తన నియంతృత్వ పాలనతో మిగతా2లో..*

## బిఆర్ఎస్‌లో...

# ఆ నలుగురే మిగులుతారు

కెసిఆర్ జైలుకు పంపాల్సిన లక్ష్యం నెరవేరాల్సి ఉంది

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ముగిసిన కురియన్ కమిటీ పర్యటన

ఎన్నికల ఫలితాలపై ఎంపీలు ఎమ్మెల్యేల అభిప్రాయ సేకరణ



*హైదరాబాద్ జూలై 12(నిఘా న్యూస్): తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ఆరా తీసేందుకు హైదరాబాద్‌కు వచ్చిన కురియన్ కమిటీ రెండ్రోజుల పర్యటన ముగిసింది. రాష్ట్రానికి చెందిన ఎంపీలు, ఎంపీ అభ్యర్థులు మిగతా2లో..*

# కబ్జాలను సహించేది లేదు

నాలాలు చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన చర్యలు

బలమైన వ్యవస్థగా హైడ్రా రూపకల్పన

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు




**హైదరాబాద్ జూలై 12(నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విపత్తుల నిర్వహణ విభాగాన్ని విస్తృతం చేయాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ హైడ్రా విధి విధానాలపై *మిగతా2లో..*

## ఉచిత బస్సు

# ఏమైంది బాబు

మోడీ అంటేనే మోసం హామీలు అమలు చేయని వైనం

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల





*విజయవాడ జూలై 12(నిఘా న్యూస్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి నెల పూర్తైన సందర్భంగా ఏపీసీసీ చీఫ్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చి నెల దాటిందని కూటమి కలిపి చేసిన వాగ్దానాలు ఎన్నో ఉన్నాయన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి మిగతా2లో..*

# బిజెపిలో సామాన్య కార్యకర్తకూ... ముఖ్యమంత్రి అవకాశం

(మొదటిపేజీ తరువాయి)


ఎన్నటికీ పొత్తు కుదుర్చుకోదని ఆయన స్పష్టం చేశారు. కేంద్రమంత్రి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మంచి ఫలితాలు సాధించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అమరుల ఆకాంక్షలను నెరవేర్చేది భాజపా ఒక్కటేనని చెప్పారు. గాంధీ భవన్‌కు తెలంగాణ భవన్‌కు తేడా లేదని కాంగ్రెస్, భారాసలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. శంషాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాజపా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరు కాగా రాష్ట్రానికి చెందిన మరో కేంద్రమంత్రి బండి సంజయ్, భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ భాజపాకు ఓట్లు, సీట్లు ఇచ్చిన తెలంగాణ ప్రజలకు సెల్యూట్. ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్‌గిరి గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. ఆయన సొంత జిల్లాలోనూ భాజపాదే ఆధిపత్యం. పార్టీ ఓటు బ్యాంకు 14 నుంచి 35 శాతానికి పెరగడం సాధారణ విషయం కాదు. పదేళ్లు పాలించిన భారాస ఒక్క ఎంపీ సీటు గెలవలేక ప్రజాగ్రహానికి గురైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ కాలంలోనే ప్రజా విశ్వాసం కోల్పోయింది.



ఆ పార్టీ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చింది. వంద రోజులు దేవుడెరుగు, ఎనిమిది నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. ఫిరాయింపుల విషయంలో కేసీఆర్ తరహాలోనే కాంగ్రెస్ వెళ్తోందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని, ఇప్పటివరకు ఎందుకు చేయలేదని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై విద్యార్థులు, మహిళలు పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతోందని, రాజకీయ ఫిరాయింపులే అజెండాగా కాంగ్రెస్ పాలిస్తోందని దుయ్యబట్టారు. తెలంగాణను దోపిడీ చేసి ఢిల్లీ పెద్దలకు సూట్‌కేసులు పంపుతున్నారని ఆరోపణలు చేశారు.

బిఆర్ఎస్ ఓట్లు బిజెపికి పడ్డాయని కాంగ్రెస్ ఆరోపణలు చేస్తుందని, బిఆర్ఎస్-బిజెపి ఎప్పటికి ఒక్కటి కాదు అని, కాంగ్రెస్-బిఆర్ఎస్ ఒక్కటి అని తెలియజేశారు. బీజేపీ రాష్ట్ర విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలే లక్ష్యంగా కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. పార్టీలో చేరికలపై బీజేపీ కార్యవర్గం ప్రధానంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తేనే బీజేపీలో చేర్చుకుంటామని బండి సంజయ్ ఇప్పటికే స్పష్టం చేసిన విషయం తెలిసిందే. సమావేశాలకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్, సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ అభయ్ పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శంషాబాద్ మల్లికా కన్వెన్షన్‌లో కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతోన్న సమావేశాల్లో లక్ష్మణ్, బండి సంజయ్, డీకే అరుణ, ఈటల, గరికపాటి తదితరులు పాల్గొన్నారు. అలాగే పదాధికారులు, కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు ఎమ్మెల్యేలు, జిల్లాల అధ్యక్షులు, కార్పోరేటర్లు హాజరయ్యారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత జరుగుతున్న మొదటి కార్యవర్గ సమావేశం ఇది. భవిష్యత్తు ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హావిరీలు అమలు చేసేలా ఒత్తిడి తీసికొచ్చే కార్యక్రమాలపై ఈ సమావేశాల్లో నేతలు దిశానిర్దేశం చేయనున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



(మొదటిపేజీ తరువాయి)

ప్రకాష్ గౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇప్పటివరకు 8మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నట్లు సమాచారం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలువురు బీఆర్ఎస్ నేతలు ఆ పార్టీని వీడారు. మాజీ మంత్రి దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, ఎంపీలు రంజిత్ రెడ్డి, పసునూరి దయాకర్, పోచారం శ్రీనివాసరెడ్డి వంటి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో జడ్పీ ఛైర్మన్ పీఠాలు, మునిసిపల్ పీఠాలు కాంగ్రెస్ వశమయ్యాయి. జిల్లా స్థాయి నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.

## కొత్త ఎమ్మెల్యేలకు శిక్షణ



(మొదటిపేజీ తరువాయి)

వింటే చాలు రాజకీయాల్లో ఎదుగుతారని చెప్పారు. శుక్రవారం రుషికొండ ఏ 1కన్వెన్షన్ సెంటర్‌లో వెంకయ్య నాయుడు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. 75 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తరాంధ్రకు అప్తుడుగా వెంకయ్య నాయుడు ఉన్నారంటే అది ఏపీ అదృష్టమని కొనియాడారు. తన బాడీ లాగ్వేంజ్‌కి, తనకు లభించిన కుర్చీకి సరిపోలడం లేదని.. కానీ తన కుర్చీకి ఏమాత్రం అగౌరవం రాకుండా చూసుకుంటానని ఉద్ఘాటించారు. తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలకు ట్రైనింగ్ క్యాంపులు పెట్టబోతున్నామని .. వారికి వెంకయ్యనాయుడు వచ్చి తర్ఫీదు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు. ఏపీ విభజన జరిగినప్పుడు ఏరకమైన నష్టం వస్తుందో గ్రహించి అనేక ప్రతిపాదనలు సాధించిన ఘనత వెంకయ్యనాయుడుది అని మిజోరాం గవర్నర్ డాక్టర్ కంభంపాటి హరిబాబు వ్యాఖ్యానించారు. తెన్నేటి విశ్వనాథం , గౌతులచ్చన్న వంటి యోధులవద్ద వారి జీవనం మొదల్కొందని చెప్పారు. దేశంలో స్మార్ట్ సిటీలుగా ఎంపికైన మూడు నగరాల్లో విశాఖకు స్థానం లభించిందంటే వెంకయ్యనాయుడు పుణ్యమేనని కొనియాడారు. గ్రామాల్లో నూటికి నూరు శాతం రోడ్ల నిర్మాణాలకు వెంకయ్యనాయుడు రూపకల్పన చేశారని కంభంపాటి హరిబాబు పేర్కొన్నారు.

## గుంతలను సైతం పూడ్చలేని జగన్



(మొదటిపేజీ తరువాయి)

తక్షణం రూ.300 కోట్లు అవసరమని అధికారులు తెలిపారు. అత్యవసర పనులకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని సీఎం ఆదేశించారు. గత ప్రభుత్వం రోడ్ల స్థితిగతులను పట్టించుకోలేదని, వాహనదారులు, ప్రజలు ఐదేళ్ల పాటు నరకం చూశారని అన్నారు. ఈ పరిస్థితిని మార్చేలా పనులు మొదలు కావాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో 4,151 కి.మీ. మేర రోడ్లపై గుంతల సమస్య ఉందన్నారు. తక్షణమే మరమ్మతులు చేయాల్సిన రోడ్లు మరో 2,936 కి.మీ. మేర ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తంగా రాష్ట్రంలో 7,087 కిలోమీటర్ల పరిధిలో తక్షణం పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## బిఆర్ఎస్‌లో... ఆ నలుగురే మిగులుతారు

(మొదటిపేజీ తరువాయి)



ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంఛార్జిలు, డీసీసీ అధ్యక్షులతో భేటీ అయిన కురియన్ కమిటీ సభ్యులు అప్పటి రాజకీయ పరిణామాలపై ఆరా తీశారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన కమిటీ భేటీకి నాయకులంతా హాజరై వారి అభిప్రాయాలు తెలియజేశారు. మొదటి రోజు 16 లోక్‌సభ అభ్యర్థుల నుంచి అభిప్రాయాలు తీసుకున్న కమిటీ శుక్రవారం అనేక మంది నాయకుల అభిప్రాయాలను సేకరించింది. కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కి ఎక్కు మెజార్టీ వచ్చిందని కమిటీకి చెప్పినట్లు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి విలేకరులకు తెలిపారు. కురియన్ కమిటీని కలిసి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని రాజకీయ పరిణామాలపై వివరించినట్లు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వెల్లడిచారు. తన లక్ష్యం ఒకటి నెరవేరిందని, కేసీఆర్‌ను జైలుకు పంపాల్సిన లక్ష్యం నెరవేరా ల్సి ఉందని చెప్పారు. భారాసలో ఎవరూ ఉండరన్న ఆయన హరీశ్‌రావు భాజపాలోకి వెళ్తారని జోస్యం చెప్పారు. జగదీశ్ రెడ్డి కాంగ్రెస్‌లోకి వస్తే తీసుకోబోమని స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో ఏం జరిగిందో కమిటీకి తెలియజేసినట్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు.

## త్వరలో కాంగ్రెస్‌లో... బిఆర్ఎస్ ఎల్‌పి విలీనం

(మొదటిపేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో మిగిలేది నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బి÷ఖఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కేటీఆర్ కార్పొరేట్ కంపెనీ లాగా నడిపారని విమర్శించారు. కేసీఆర్‌ను కలవాలంటే ఎమ్మెల్యేలకు అపాయిట్మెంట్ కూడా దొరికేది కాదన్నారు. ఒకవేల దొరికినా, గంటల తరబడి వెయిట్ చేయించేవారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛ ఉంటుందని అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్‌పై నమ్మకం లేకనే ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యేలను పురుగుల్లా చూసేవారన్నారు. విలువ లేని చోట ఉండలేక కాంగ్రెస్‌లో చేరుతున్నారని వెల్లడిరచారు.కాంగ్రెస్‌లో అందరికి విలువ ఉంటుందన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎమ్మెల్యేలకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ఉండేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధి చేద్దాం అంటే అసలు ఫండే లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొంత మంది మంత్రులు, ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. దోచుకున్న వారి వివరాలు త్వరలో బయట పెడతానన్నారు. 10 ఏళ్లలో కేటీఆర్ బినామీలు వేల కోట్లు దండుకున్నారని త్వరలో సాక్షాలతో బయట పెడుతానని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలను కాపాడుకోడానికి ఆరు నెలల్లో అధికారంలోకి వస్తామని మేకపోతు గాంబీర్యం చూపిస్తున్నారన్నారు. సొంత కుటుంబ సభ్యురాలు కవిత జైల్లో ఉంటే ఆమెను బయటకు తీసుకు రాకుండా రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే దానం నాగేందర్ తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు.

## రఘురామ కస్టోడియల్ టార్చర్... ఏ 3గా జగన్

(మొదటిపేజీ తరువాయి)

తనపై దాడి చేశారని ఆరోపించారు. దాంతోపాటు హత్యాయత్నం చేశారని ఫిర్యాదులో తెలిపారు. తప్పుడు నివేదికలు ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో సునీల్‌కుమార్ (ఏ1), ఇంటెలిజెన్స్ మాజీ డీజీ పీఎస్ఆర్ ఆంజనేయులు (ఏ2), జగన్ (ఏ3),అప్పటి సీఐడీ ఏఎస్పీ విజయ్‌పాల్ (ఏ4), గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి (ఏ5)పై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. హత్యాయత్నం, తప్పుడు నివేదికలు, భయభ్రాంతులకు గురిచేయడం తదితర అంశాలకు సంబంధించిన పలు సెక్షన్లు పెట్టారు. వీటిలో బెయిల్‌బుల్, నాన్‌బెయిల్‌బుల్ సెక్షన్లు కూడా ఉన్నాయి. వైసీపీ ప్రభుత్వంలో సునీల్ సీఐడీ డీజీగా పని చేశారు. అప్పుడు ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణంరాజును కస్టడీకి తీసుకున్న సమయంలో కొట్టడమే కాకుండా హత్యాయత్నం చేశారని, చిత్ర హింసలు పెట్టారని ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ సీఐడీ సునీల్‌తోపాటు పలువురు అధికారులపై పోలీసులు పలు సెక్షన్లకింద కేసు నమోదు చేశారు. జగన్ ప్రభుత్వ హాయంలో తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్‌పై గుంటూరు ఎస్పీకి రఘురామ కృష్ణం రాజు ఫిర్యాదు చేశారు. తనపై పోలీస్ కస్టడీలో జరిగిన హత్యాయత్నానికి బాధ్యులుగా సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్, ఇంటిలిజెన్స్ చీఫ్ సీతారామంజనేయులు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, అప్పటి సీఐడీ, అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్‌లపై కేసు నమోద్కైంది. తనకు అయిన గాయాలపై కోర్టుకు గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తప్పుడు నివేదిక ఇచ్చారని ఫిర్యాదు చేశారు. జగన్ రెడ్డిని విమర్శిస్తే తనను చంపేస్తానని సునీల్ కుమార్ తనను బెదిరించారని కూడా రఘురామ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఈ నెల 16న... కలెక్టర్లు ఎస్పీలతో రేవంత్ భేటీ



(మొదటిపేజీ తరువాయి)


ధరణిపై ప్రభుత్వం సబ్ కమిటీ వేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వస్తున్న అభ్యంతరాలు, వాటికి పరిష్కార మార్గాలపైనా సమావేశం చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ నడుస్తున్న నేపథ్యంలో విత్తనాలు, ఎరువుల సమస్యలపైనా డిస్కస్ చేయనున్నారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైనందున పాఠశాలలు, గురుకులాల్లోని అంశాలపై చర్చ జరగనుంది. సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు, ఎపిడమిక్ సెల్ ల పనితీరు సర్కారు దవాఖానాల్లో వైద్య సేవల తీరు మందుల అందుబాటు తదితర అంశాలపై సీఎం చర్చిస్తారని తెలుస్తోంది.

వైద్యానికి ప్రాధాన్యం ఇస్తున్న రేవంత్ సర్కారు ఆరోగ్య శ్రీ పథకం కింద గత ప్రభుత్వ హయాంలో ఉన్న రూ. 5లక్షల సాయాన్ని 10 లక్షలకు పెంచిన విషయం తెలిసిందే. ఆరోగ్య శ్రీ సేవలపైనా సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పై ఎస్పీలతో సీఎం చర్చించనున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపైనా ఆరా తీయనున్నారు. ముఖ్యంగా డ్రగ్స్ కంట్రోల్ పై ప్రభుత్వం దృష్టి సారించిన విషయం తెలిసిందే. వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం ఆరా తీయనున్నారు. రాష్ట్రం నుంచి డ్రగ్స్ మహమ్మారిని తరిమేందుకు ఏం చేయాలనే అంశాన్ని ఎస్పీలతో చర్చించే అవకాశం ఉంది. సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది. అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు తమ స్టైల్ ను మార్చి లూటీ చేస్తున్నారు. వీటికి చెక్ పెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించే అవకాశం ఉంది. ఏది ఏమైనా బదిలీలు, పదోన్నతుల తర్వాత.. బడ్జెట్ సమావేశాలకు ముందస్తుగా జరుగుతున్న ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యం ఏర్పడింది.

# ఏటా జూన్ 25న... సంవిధాన్ హత్యా దివస్

(మొదటిపేజీ తరువాయి)

దేశంలో అత్యయిక స్థితి విధించి ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. ఎలాంటి కారణం లేకుండా లక్షలాది మందిని జైల్లో పెట్టారు. విలేకరుల గళాన్ని అణగదొక్కారు. ఆ చీకటి రోజులకు నిరసనగా ఇక నుంచి ఏటా జూన్ 25ను 'సంవిధాన్ హత్య దివస్'గా నిర్వహించాలని నిర్ణయించాం. ఎమర్జెన్సీ సమయంలో ప్రజలు అనుభవించిన వేదనను, దాన్ని ఎదిరించి నిలబడిన యోధులను ఆ రోజున గుర్తుచేసుకుందాం' అని అమిత్ షా రాసుకొచ్చారు. ఈ ప్రకటనపై ప్రధాని మోదీ స్పందించారు. నాటి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అణగదొక్కి ఎలాంటి పాలన సాగించిందో ఈ సంవిధాన్ హత్య దివస్ మనకు గుర్తుచేస్తుంది. దేశ చరిత్రలో కాంగ్రెస్ రాసిన చీకటి దశ కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ స్మరించుకునే రోజు అది అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రపతి దేశవ్యాప్త ఎమర్జెన్సీని విధిస్తున్నట్లు 1975 జూన్ 25వ తేదీ అర్ధరాత్రి



ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆకాశవాణి ద్వారా ప్రకటించారు. రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభకు ఆమె ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై షరతులతో కూడిన స్టే ఉత్తర్వును సుప్రీంకోర్టు వెలువరించిన కాసేపటికే ఇందిర ఈ సంచలనాత్మక నిర్ణయం తీసుకున్నారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు దూరంగా ఆమె ఉండాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఆమె ఎమర్జెన్సీ నిర్ణయం తీసుకున్నారు. అది సంచలనాత్మకం కావడంతోపాటు రాజకీయంగా ఇప్పటికీ తీవ్ర విమర్శలకు తావిస్తున్న విషయం తెలిసిందే. ఆమెను తొలగించేందుకు దేశవ్యాప్త ఉద్యమానికి జయప్రకాశ్ నారాయణ్ (జేపీ) పిలుపునిచ్చారు. విపక్ష నేతల్కెన జేపీ, అడ్వాణీ, వాజ్‌పేయి, మొరార్జీ దేశాయ్ సహా అనేకమందిని ఎమర్జెన్సీ సమయంలో ఖైదు చేశారు. పత్రికా స్వేచ్ఛపై కోత సహా అనేక రకాలుగా ఆంక్షలకు కారణమైన ఎమర్జెన్సీని ముగిస్తూ, ఎన్నికలు నిర్వహించబోతున్నట్లు 1977 జనవరి 18న ఇందిర ప్రకటించారు. ఆ ఏడాది మార్చి 16 నుంచి 20 వరకు ఎన్నికలు నిర్వహించి, 21న అత్యయిక పరిస్థితిని ఎత్తివేశారు.

# ఉచిత బస్సు ఏమైంది బాబు

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం వచ్చిన రెండో రోజే మహిళలకి ఉచిత బస్సు ప్రయాణం హావిరీ నెరవేర్చారని తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వానికి ఎందుకు ఇంత సమయం పడుతుందని ప్రశ్నించారు. మహిళలకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది కాబట్టి ఈ అంశం లేవనెత్తుతున్నామన్నారు. ఒక మహిళకి భద్రత అనేది బస్సు ప్రయాణం నుంచి ఉంటుందన్నారు. మహిళలకు పనికొచ్చే ఈ చిన్న పథకానికి ఎందుకు ఇంత సమయం పడుతుందో అర్థం కావట్లేదన్నారు. సూపర్ సిక్స్ హావిరీలో భాగంగా అమ్మకి వందనం పథకం ఇవ్వాలన్నారు. ఈ స్కీం లో ప్రతి తల్లికి అన్నారని, ప్రతి బిడ్డకి ఇవ్వాలన్నారు. చంద్రబాబు ఈ పథకంపై క్లారిటీ ఇవ్వాలని



షర్మిల డిమాండ్ చేశారు.గతంలో జగన్ కూడా హావిరీ ఇచ్చి మాట తప్పారని మండిపడ్డారు. ప్రతి బిడ్డకి రూ.15వేలు ఇస్తామని తన చేత కూడా ప్రచారం చేయించారన్నారు. వైజాగ్ స్టీల్‌కు ఇంతవరకు కాప్టిమ్ మైన్ లేదన్నారు. మోదీ ఏపీకి పోలవరం, స్పెషల్ స్టేటస్ ఇస్తామని పలు హావిరీలు ఇచ్చారు కానీ నెరవేర్చలేదన్నారు. మోదీ అంటేనే మోసం గతంలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు వైజాగ్ స్టీల్‌ను కాపాడలేక పోయారని విమర్శించారు. వైజాగ్ స్టీల్ నష్టాలలో ఉంటే ఎందుకు తగిన నిర్ణయాలు తీసుకోలేదని విమర్శించారు.

ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిందని, వైజాగ్ స్టీల్‌పై మోదీతో మాట్లాడి ప్రజలకి ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని షర్మిల హితవు పలికారు.

# కబ్జాలను సహించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హోర్డింగ్స్, ఫ్లెక్సీల తొలగింపు బాధ్యత హైడ్రాకు ఇవ్వాలని సూచించారు. జోన్ల విభజనలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠిన నిబంధనలు రూపొందించాలని ఆదేశించారు. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలని, అందుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా హైడ్రా విధివిధానాలపై చర్చ జరిగింది. హైడ్రా విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు వరకు 2 వేల చదరపు కి.మీ. పరిధిలో హైడ్రా విధులు నిర్వహించేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న అనధికారిక హోర్డింగ్స్, ఫ్లెక్సీలు తొలగించాలి.




అపరాధ రుసుము వసూలు బాధ్యత హైడ్రాకు బదలాయించాలని ఆదేశించారు. జోన్ల విభజనలో పోలీస్ స్టేషన్ పరిధులు,అసెంబ్లీ నియోజకవర్గ పరిధులు పూర్తిగా ఒకే జోన్‌లో వచ్చేలా జాగ్రత్త వహించాలన్నారు.

నాళాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణల విషయంలో నిబంధనలు కఠినతరం చేసేలా అధ్యయనం చేయండని అధికారులను సీఎం ఆదేశించారు. హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, మున్సిపల్ విభాగాల మధ్య ఎప్పటికప్పుడు సమన్వయం ఉండేలా చూడాలి. ఒక బలమైన వ్యవస్థగా హైడ్రా ఉండాలి. అవసరమైతే ప్రత్యేక నిధులు కేటాయించే అంశాన్ని పరిశీలించండి. అసెంబ్లీ సమావేశాల్లోగా పూర్తిస్థాయి విధివిధానాలు రూపొందించండని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు.

# నదిలో కొట్టుకు పోయిన 65 మంది..!

**ఖాట్మండ్ జూలై 12(నిఘా న్యూస్):** నేపాల్‌లో శుక్రవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటు చేసుకొంది. నారాయణఘాట్-ముగ్‌లింగ్ జాతీయ రహదారిపై తెల్లవారుజామున 3.30 సమయంలో కొండ చరియలు విరిగి పడ్డాయి. ఆ సమయంలో భారీగా వర్షం కూడా కురుస్తోంది. దీంతో అదే మార్గంలో దాదాపు 65 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న రెండు బస్సులపై కొండచరియలు పడడంతో ఆ రెండు బస్సులు పక్కనే ఉన్న త్రిశూల్ నదిలో పడ్డాయి. గల్లంత్కెన వారిలో ఏడుగురు భారతీయులు కూడా ఉన్నట్లు సమాచారం. వీరు ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలొస్తున్నాయి. కానీ,ఎటువంటి అధికారిక ధ్రువీకరణ రాలేదు. మరో బస్సుపై కొండచరియలు




విరిగిపడటంతో డ్రైవర్ మృతి చెందాడు. 24 మంది ప్రయాణికుల తో ఓ బస్సు కాఠ్‌మాండూ వెళుతోంది. మరో బస్సులో 41 మంది ఉన్నట్లు గుర్తించారు. వీటిని గణపతి డీలక్స్, ఏంజెల్ బస్సులుగా గుర్తించారు. వీటిల్లో గణపతి డీలక్స్‌కు చెందినదిగా భావిస్తున్న బస్సు నుంచి ముగ్గురు ప్రయాణికులు తప్పించుకొన్నారు. బస్సు ప్రమాదానికి గురికాగానే వారు దానిలోనుంచి బయటకు దూకేసినట్లు కాఠ్‌మాండూ పోస్టు పేర్కొంది. అదే మార్గంలో మరోచోట కూడా బస్సుపై కొండచరియ విరిగిపడటంతో దాని డ్రైవర్ తీవ్రంగా గాయపడి మృతి చెందారు. ఈ బస్సు బుట్వాల్ నుంచి కాఠ్మాండూకు వెళుతోంది. మృతుడిని మేఘ్‌నాథ్‌గా గుర్తించారు. ఈ ఘటనపై నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహాల్ విచారం వ్యక్తంచేశారు. ప్రభుత్వ ఏజెన్సీలు అక్కడ బాధితుల గాలింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ దేశ సాయుధ దళాలు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.

## బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు



**రామంతపూర్, జూలై 12 (నిఘా న్యూస్):** శంషాబాద్ లో జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రామంతపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి అభినందనలు తెలియజేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బిజెపి కార్పొరేటర్లు, ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర హెూటల్ ను ప్రారంభించిన ఎంపీ ఈటెల రాజేందర్



**మేడ్చల్, జులై 12 (నిఘా న్యూస్):** గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో మినీ ట్యాంక్ బండి దగ్గర రాఘవేంద్ర హెూటల్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర హెూటల్ యాజమాన్యం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి ,మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ అమర మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు అమరం సరస్వతి, దొడ్ల మల్లికార్జున్, మున్సిపల్ ప్రెసిడెంట్ ఉషి గారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ముక్కిడిగాళ్ళ మహేష్, మలిగే అశోక్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి కావేరి శ్రీధర్, మహిళా మోర్చా ప్రెసిడెంట్ బట్టి కాడి నవనీత, ఓబీసీ మోర్చా ప్రెసిడెంట్ బాలే రావు అభిలాష్, సీనియర్ నాయకులు మండల రవీందర్ గౌడ్ ,బండారి సురేష్, ఆంజనేయులు, లేబర్ వుడ్ వాస్తవ్యులు వెంకట్, ఏజీ కాలనీ వాస్తవ్యులు సుభాష్ రెడ్డి, తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ చేసిన కార్పోరేటర్ కక్కిరేణి చేతన హరీష్



**హబ్సిగూడ, జూలై 12 (నిఘా న్యూస్):** హబ్సిగూడ జెఎస్ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు హబ్సిగూడ డివిజన్ బీజేపీ మహిళా మొర్చా ఉపాదక్ష్యురాలు సాధినేని గీత ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్సిళ్ళు, పెన్నులు, స్టేషనరీ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతనా హరీష్ హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ చక్కగా చదువుకొని భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే దిశగా మీ ఆలోచనలు ఉండాలని, విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని సూచించారు. తద్వార సమసమాజం మొత్తం ఎప్పుడు సేవా దృక్పథంతో ఉంటూ ఒకరికి ఒకరు సహాయపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బండి పద్మ, డివిజన్ ప్రధాన కార్యదర్శులు చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్ ,గిరిజన మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బానోత్ రమేష్ నాయక్, రంగరవి, అల్కాపూరి సురేష్, పుల్లూరి భాస్కర్ ,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లతా రెడ్డి, కొండేరు స్రవంతి, అనంత లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు బాబ్య నాయక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రజలతోనే పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, జూలై 12 (నిఘా న్యూస్):** పని చిన్నదే... ఎన్నో ఏళ్లుగా పెండింగ్, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయిన ప్రతి ఒక్కరికీ ప్రజా పాలనలో పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నామని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.రేవంతన్న అండగా, ప్రతి రోజూ వచ్చే నా ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు తోడుగా ఉంటూ పని చేస్తున్నానని ఇక మీద కూడా చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు ప్రజా పాలన... పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని వెల్లడించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలు తెలుసుకున్న ఆయన సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# నైని బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తాం

- ఒడిస్సా సీఎం మోహన్ చరణ్ మాంఝీ
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వినతికి స్పందించిన ఒడిస్సా సీఎం
- వెంటనే చర్యలు చేపట్టండి అంటూ అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు





**హైదరాబాద్/ఒరిస్సా, జులై 12 (నిఘా న్యూస్):** 2015లో సింగరేణి కేటాయించిన ఒరిస్సా రాష్ట్రం అంగుల్ జిల్లాలోని నైని బొగ్గు గనుల్లో తవ్వకాలు చేపట్టడానికి సహకరించాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఒడిస్సా సీఎంను కోరగా ఆయన వెంటనే స్పందించారు. నైనీ బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిగా సహకరిస్తామని ఒడిస్సా సీఎం భరోసా ఇవ్వడం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ఉన్నతాధికారులకు వెను వెంటనే ఆదేశాలు జారీ చేశారు. నైని బ్లాక్ లో సింగరేణి కార్యకలాపాల ప్రారంభానికి సంబంధించి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని కోరేందుకు శుక్రవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారుల బృందంతో కలిసి ఒడిస్సా సీఎంను ఆ రాష్ట్ర సచివాలయంలో కలిశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సింగరేణికి బొగ్గు బ్లాకుల ఆవశ్యకతను వివరించారు. 2017 లోనే సింగరేణికి నైని గనులను కేటాయించారు తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ విషయాలకు సంబంధించి గత ప్రభుత్వంలో నాటి బొగ్గు గనుల మంత్రి ప్రహ్లాద జోషిని కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు.నాడు అందచేసిన వినతి పత్రాల ను అందజేశారు.తాడిచర్ల బ్లాక్, నైని బ్లాక్ లకు సంబంధించిన అడ్డంకులను తొలగించాల్సిందిగా గతంలోనే విజ్ఞప్తి చేసినట్టు వివరించారు. నైనీ బ్లాకు లో గనుల తవ్వకానికి పారిశ్రామిక, పర్యావరణ సైతం వచ్చాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒడిస్సా సీఎంకు వివరించారు. అటవీ, ప్రైవేటు భూములను సింగరేణికి బదలాయించాల్సిన అంశం పెండింగ్లో ఉంది, ఈ సమస్య పరిష్కారం అయితే సింగరేణి తవ్వకాలను ప్రారంభిస్తుందని వివరించారు. నైని బ్లాక్లో తవ్వకాలు చేపట్టడం మూలంగా ఒరిస్సా రాష్ట్ర యువకులకు పెద్ద సంఖ్యలో ఉపాధి, పన్నుల రూపంలో 600 కోట్ల వరకు ఒరిస్సా సర్కార్ కు ఆదాయం సమకూరుతుందని వివరించారు. దేశంలో విద్యుత్ సరఫరా సమస్యను పరిష్కరించడానికి, ప్రభుత్వ సంస్థ సింగరేణి మనుగడకు నైనీ బొగ్గు గనులు అత్యంత ఆవశ్యకమని డిప్యూటీ సీఎం వివరించారు. ఈ మేరకు అన్ని వివరాలతో కూడిన లేఖను ఒడిస్సా సీఎంకు అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విన్నపం తో ఒడిస్సా సీఎం వెంటనే స్పందించారు. నైని బొగ్గు గనుల తవ్వకానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని డిప్యూటీ సీఎం భట్టి బృందానికి స్పష్టం చేశారు. భూముల బదలాయింపు, విద్యుత్తు, రహదారుల సమస్యలను వెను వెంటనే పరిష్కరించాలని స్థానికంగా ఉన్నత అధికారులకు ఒడిస్సా సీఎం ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రధాన కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి బలరాం నాయక్, ఇంధన శాఖ ఓఎస్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటడమే కాదు వాటిని రక్షించాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక



**మేడ్చల్, జులై 12 (నిఘా న్యూస్):** వనమహోత్సవం 2024 లో భాగంగా మేడ్చల్ మునిసిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహా రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ తుడుం గణేష్, మునిసిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి తో కలిసి కిష్టాపూర్ గ్రామంలో, మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. పట్టణంలో నాటిన మొక్కలు పరి రక్షించుటకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.పట్టణ ప్రజలు సైతం మొక్కల సంరక్షణకు పాటుపడి వనమహోత్సవ విజయవంతానికి కృషి చేయాలని కోరారు.ప్రతి వార్డులో స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కల పంపిణీ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నరసింహ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్ రెడ్డి ,ఇంచార్జ్ సానిటరి ఇన్స్పెక్టర్ రామ్ చందర్, వార్డ్ ఆఫీసర్ ప్రవీణ్, మల్లారెడ్డి కళాశాల చైర్ పర్సన్ మల్లారెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ రెడ్డి, రాజు గారు, ప్రేమ్ చందర్ గారు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్దులు, మునిసిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు 35వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేతలి

### మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్లి



**సిరిసిల్ల, జులై 12 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ(కలం నిఘా న్యూస్ జులై 12 జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి పూజ కిషన్ దంపతులకు పదేళ్ల క్రితం వివాహం జరగగా వారికి మణిదీప్ (6), కూతురు దివ్యశ్రీ (2) చిన్నారులు ఉన్నారు, తల్లిదండ్రులు ఇద్దరు కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్న క్రమంలో విధి వక్రించి అనారోగ్య కారణాలతో తల్లి పూజ 5 నెలల క్రితమే మృతి చెందగా తండ్రి ఈనెల 2న అనారోగ్య కారణాలతో కిషన్ మృత్యువాత పడ్డాడు. తల్లితండ్రులు ఇద్దరు కేవలం 5 నెలల వ్యవధిలోనే మృతి చెందడంతో మణిదీప్, దివ్యశ్రీలు ఇద్దరు అనాథలు అయ్యారు. విషయం తెలుసుకున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు ట్రస్టు మరియూ ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేయగా దాతలు మనవతా దృక్పథంతో స్పందించి దాదాపు 35వేల రూపాయల వరకు విరాళాల రూపంలో అందించడంతో 35వేల రూపాయల చెక్కును కిషన్ కుటుంబ సభ్యులకు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, బెజ్జంకి రవీందర్, గౌంగళ్ల రవికుమార్, పొలాస రాజేందర్, గౌండ ప్రసాద్, కోడిమ్యాల, తిప్పాయి పల్లికి సంబంధించిన పులి వెంకటేష్ గౌడ్, కోరండ్ల నరేందర్ రెడ్డి, లొగాల రాజేశం, దుబ్బాక శ్రీనివాస్, బొక్కెన కృష్ణకుమార్, దేవదాస్, కొత్తూరు స్వామి, బైరి వెంకటి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి, మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణం

### పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు



**ఉప్పల్, జులై 12 (నిఘా న్యూస్):** రెడ్డి, మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణంలో భాగంగా జరుగుతున్న పనులను శుక్రవారం రెడ్డి మున్నూరు కాపు స్మశాన వాటిక పునర్నిర్మాణ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. పలు సూచనలు, సలహాలు చేసి అదేవిధంగా అప్పట్లో నాగోల్ ఫతుల్లా గూడ లోని ముక్తి ఘాట్ ని సందర్శించినప్పుడు అక్కడ కొన్ని ఆధునిక హంగులతో ఉన్న నిర్మాణాలను ఇక్కడ కూడ నిర్మించే విధంగా సూచనలు చేశారు. వీలైనంత త్వరలో అన్ని పనులు పూర్తిచేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని కమిటీ సభ్యులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దుబ్బా నర్సింహారెడ్డి, మేకల మధుసూదన్ రెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి, గోనె అర్జున్ రెడ్డి, షామీర్పేట్ ధర్మారెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి, షామీర్పేట్ యాదిరెడ్డి, మందముల అంజిరెడ్డి, మేకల వెంకట్రామిరెడ్డి, గోనె జగదీశ్వర్ రెడ్డి, షేరి నరసింహారెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, నాయబు వెంకటేశ్వరరావు, ఉల్చ రాజు, సుక్క చంద్రశేఖర్, రోకటి రాము,కాయ హనుమంతు,కంచర్ల శ్రీనివాస్, ఉల్చా పెద్దరాజు, మందువా శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

### పాలడుగు గ్రామానికి..

# పంచాయితీ కార్యదర్శిని నియమించాలని సిపిఎం నిరసన




**మోత్కూర్, జూలై 12 (నిఘా న్యూస్):** మండలంలోని పాలడుగు గ్రామానికి కార్యదర్శి లేక ప్రత్యేక అధికారి రాక గత ఇరవై రోజులుగా అధికారుల పర్యవేక్షణ లేక పనులు మందగించిన గ్రామ పంచాయితీకి వెంటనే కార్యదర్శిని నియమించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత నెల జూన్ 22 న పంచాయితీ కార్యదర్శి సెలవు పెట్టి వెళ్ళగా సర్పంచ్ స్థానంలో ప్రత్యేక అధికారిగా నిమితులైన మోత్కూర్ డిటిఓ గ్రామానికి రాకపోవడం ఇరవై రోజులు గడుస్తున్న ఇప్పటివరకు ఇంచార్జ్ కార్యదర్శి కూడ నియమించక పోవడంతో అధికారుల పర్యవేక్షణ లేక గ్రామంలో పారిశుధ్యం, వీధి లైట్లు లాంటి అనేక సమస్యలు కుంటు పడ్డాయని అన్నారు. వివిధ పనుల పై పంచాయితీ కార్యాలయం వద్దకు వచ్చిన ప్రజలకు కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో తమ సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. వర్షకాలం కావడంతో నీటి ట్యాంకులు శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం, మురికి కాలువలు తీయడం లాంటి పారిశుధ్యాన్ని నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. వెంటనే పంచాయితీ కార్యదర్శిని నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, వద్దేపల్లి లక్ష్మణ్, దడిపల్లి సైదులు, పంగ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని మండల ప్రత్యేక అధికారి జీవారత్నం మండల ఎంపీడీవో శుక్రవారం ముక్దంపూర్ గ్రామపంచాయతీలో మండల పరిషత్ ప్రత్యేక అధికారి వన మహోత్సవ కార్యక్రమం అంగన్వాడి సెంటర్ స్కూల్ విజిట్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఈసీ టిఏ పంచాయతీ సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

*-నారాయణపేట, జూలై 12 (నిఘా న్యూస్):*

---



నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని పగిడిమర్రి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మూడు నెలల కిందట పనిచేసిన కూలి వేతనాలు మూడు నెలలు గడిచిపోయిన కూలి వేతనాలు చేతికి అందక ఇబ్బందులు పడుతున్నామని గ్రామంలోని నిత్యవసర వస్తువులు కిరాణా షాపులలో బాకీ పెట్టి నేటి వరకు కూలి వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నామని ఉపాధి కూలీ చాంద్ పాషా..?

*-నారాయణపేట, జూలై 12 (నిఘా న్యూస్):*

---

## వ్యాక్సిన్ సెంటర్ నీ సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**రామంతపూర్, జూలై 12 (నిఘా న్యూస్):** రామంతపూర్ పరిధిలోని రాజేంద్ర నగర్ లో చిన్న పిల్లలకి వేసే వ్యాక్సిన్ సెంటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిర్ణీత గడువులోగా పిల్లల కి సమయానికి వ్యాక్సిన్ వేయించాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బి ఆర్ ఎస్ నాయకులు బోసాని పవన్ కుమార్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

### ఉప్పల్ సిపిఎం కమిటీ విజ్ఞప్తి



**ఉప్పల్, జూలై 12 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు, ప్రాజెక్ట్ ఆఫీసర్ రమాదేవిలకు సిపిఎం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆరు గ్యారంటీలు అమలు కోసం వార్డుల వారీగా అప్లికేషన్ తీసుకున్నారని, అందులో భాగంగా గృహ జ్యోతి 200 యూనిట్లు ఫ్రీ కరెంట్ గ్యాస్ సబ్సిడీ ఉప్పల్ సర్కిల్లో చాలామందికి అమలు కావడం లేదని, వెంటనే అమలు చేయాలని వార్డుల వారీగా విచారణ చేసి అర్హులను గుర్తించాలని సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద, ఉప్పల్ సర్కిల్ సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు జే.ఉపేందర్, వై.వెంకటేశ్వర్లు, పద్మ,సిపిఎం పార్టీ నాయకులు ఏ వెంకటేష్, ఎస్.రవి, పి.వెంకటేష్, కే.రామచంద్రం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి

### కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



**మేడ్చల్, జులై 12 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డులో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ మానవ మనుగడకు మొక్కలు చాలా ప్రధానమైనవని కావున ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ పవన్,మమత,ఆర్పీలు అనిత, బాలమణి, లావణ్య మేడ్చల్ పట్టణ పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భార్యను హత్య చేసి.. పరారైన భర్త



**ఉప్పల్, జూలై 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఓ వివాహిత హత్యకు గురైన సంఘటన స్థానికుల సమాచారంతో ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సాకి చెందిన ప్రదీప్ బోలా, మధుస్మిత (28)దంపతులు న్యూ భరత్ నగర్ లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. శుక్రవారం ఆ ఇంట్లో నుండి భరించలేని దుర్వాసన రావడంతో స్థానికులు 100కి డయల్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గది తెరిచి చూడగా.. కుళ్ళిన స్థితిలో మధుస్మిత మృతదేహాన్ని గుర్తించామని, గత కొన్ని రోజులుగా దంపతులు ఇద్దరు గొడవ పడుతున్నట్లు, అదే గొడవ 3 రోజుల క్రితం హత్యకు దారి తీయ్యొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం భర్త పరారీలో ఉన్నాడని, సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని అన్ని కోణాల్లో విచారణ చేసి త్వరలో వివరాలు తెలుస్తాయని ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం




**మేడ్చల్, జులై 12 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం పూడూర్ గ్రామ పంచాయతీ ఆఫీస్ దగ్గర నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మెడిసిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడును. ఈ వైద్య శిభిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి,ముక్కు,గొంతు, వరిబీజము, బీజకుట్టు, గడ్డలు, కనథులు,థైరాయిడ్ గడ్డలు, గర్భసంచికి సంబంధించిన సమస్యలు,కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు,మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు కూడా చూడబడును. మందులు ఉచితంగా పంపిణీ చేయబడును. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## త్వరలో పూర్వ వీఆర్వోల సమస్య పరిష్కారం చేస్తాం...

### తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**పెబ్బేరు, జూలై 12 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలో రైతు భరోసా పథకం పై ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థాయి ఉన్నత సమావేశం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి హాజరైన రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని వనపర్తి జిల్లా పూర్వ విఆర్ఓలు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించి మీ ఫైల్ సర్క్యులేట్ లో ఉంది త్వరలో మీ సమస్య పరిష్కారం అవుతుంది అని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పూర్వ విఆర్వోల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బచ్చలకూర పరమేశ్వర్, కిరణ్ కుమార్ రెడ్డి, కిషన్ రావు, స్వాతి, శ్రీశైలం, గోపాల్ రావు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గట్టు గిరి ఖాతాలో సేవా రంగంలో మరో డాక్టరట్ అవార్డు



**బాలాపూర్, జూలై 12, (నిఘా న్యూస్):** మాతృదేవోభవ అనాధ ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తెలంగాణ సారస్వత పరిషత్, మనం ఫౌండేషన్ ఎనిమిదవ వార్షిక ఉత్సవాలలో ఆయనకు డాక్టరేట్ ఇచ్చి పద్మ ప్రతిభ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా గట్టు గిరి మాట్లాడుతూ నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చి డాక్టరేట్ పద్మ ప్రతిభ అవార్డు అందించిన మనం ఫౌండేషన్ చక్రవర్తి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి ఆదరణ, ప్రోత్సాహం, ఆశీస్సులతో మున్ముందు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

## ప్రజా పాలన అంటే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడమా..?

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు




**వనపర్తి, జూలై 12 (నిఘా న్యూస్):** ప్రజా పాలన అంటే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి నిర్బంధించడమా అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ప్రశ్నించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మంత్రుల పర్యటన కారణం చూపి బిజెపి నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం ఎంతవరకు సమంజసమన్నారు. కలెక్టరేట్ లోని రైతు భరోసా, చెల్లింపు విధానాలపై మంత్రుల సబ్ కమిటీ జిల్లా రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు వస్తున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తెలంగాణ రైతుల ఓట్ల కోసం అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి నేడు సబ్ కమిటీలు, విధివిధానాలు, అభిప్రాయ సేకరణ అంటూ కాలయాపన చేయడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమేనని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రెండు లక్షల రుణమాఫీ, ప్రతి ఎకరానికి రైతు భరోసా రూ.15 వేలు చెల్లింపు,కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు వర్తింపజేయాలని, రైతు కూలీలకు ఏటా రూ.12వేల ఆర్థిక తోడ్పాటు యధావిధిగా ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం విధివిధానాలు, అభిప్రాయ సేకరణతో ఆటంకాలు, షరతులు ఏర్పరచాలని చూస్తే బిజెపి జిల్లా రైతులను సంఘటితపరచి రైతాంగం తరపున ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో వనపర్తి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, మండల ఉపాధ్యక్షులు కటమోని శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి కోమారి అంజనేయులు తదితరులు ఉన్నారు.

### కొత్తగూడెం-పాల్వంచ ఏజెన్సీలో

## విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిది.






- పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహోన్నత వ్యక్తి కేఎల్ఆర్.
- లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె బీర్ పాషా.

**పాల్వంచ, జులై 12 (నిఘా న్యూస్):** కె ఎల్ ఆర్ విద్యాసంస్థల అధినేత, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు అమరజీవి కాటిరెడ్డి లక్ష్మారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా శుక్రవారం స్థానిక కె ఎల్ ఆర్ ఘాట్ వద్ద లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం-పాల్వంచ ఏజెన్సీలో విద్యా వ్యాప్తికి లక్ష్మారెడ్డి చేసిన కృషి మరువలేనిది అని లక్ష్మారెడ్డి మొదటి నుంచి పోరాట పటిమ కలిగిన వ్యక్తి గా ఒక్కపడు విద్యార్థి నాయకుడుగా పేద విద్యార్థుల సమస్యలు తెలిసిన వ్యక్తిగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో అనేక విద్యా సంస్థలను స్థాపించి పేద విద్యార్థులకు విద్య అందించిన వ్యక్తని అన్నారు. పేదల కష్టాలు, బాధలు తెలిసిన మహోన్నత వ్యక్తి లక్ష్మారెడ్డిని ఎందరో పేద విద్యార్థులకు విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దిన లక్ష్మారెడ్డి అడుగుజాడల్లో నేటితరం నడుచుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. వందేళ్లైనా లక్ష్మారెడ్డి జ్ఞాపకాలు మర్చిపోలేనని తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, నారాటి ప్రసాద్, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండలం కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, ముత్యాల కిరణ్ కుమార్, ఎండీ పాషా, జకరయ్య, ఆదినారాయణ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాశవాడ లో రేషన్ షాప్ ఏర్పాటు చెయ్యాలి.బొల్లు యాదగిరి




**మోత్కూర్, జూలై 12 (నిఘా న్యూస్):** మున్సిపాలిటీ లోని కాశవాడ లో రేషన్ షాప్ ఏర్పాటు చెయ్యాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పల్లె పల్లెకు పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మోత్కూర్ లోని కాశవాడలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాశవాడ,డాబంగ్లా ఏరియాలో ఐదు వందల కుటుంబాలు నివసిస్తున్నారని,వీరంతా రోజువారి కూలి చేసుకొని జీవించే నిరుపేదలు రోజంతా పని మానుకొని రేషన్ కోసం దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ తెచ్చుకోవలసి వస్తుందని, ఈ ప్రాంతంలో రేషన్ షాప్ ఏర్పాటు చెయ్యాలని కోరారు. గత 10 సం.రాలుగా అనేక కుటుంబాలకు రేషన్ కార్డులు రాలేదని, ఉన్న రేషన్ కార్డుల్లో చాలా మంది పిల్లల పేర్లు లేవని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం పక్కన ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది కావలసిన మందులను ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు,జిల్లా కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ,టౌన్ కార్యదర్శి కూరపాటి రాములు,గుండు లక్ష్మి,ఎండీ గోరిమియా,లాల్బ్, మదార్,ఇమామ్,మొలాబీ, సత్తిబీ,దానేశాయబ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న, సన్నకారు రైతులను ఆదుకుంటాం...






- వ్యవసాయానికే తొలి ప్రాధాన్యం...
- ఎంత అవకాశం ఉంటే అన్ని నిధుల కేటాయిస్తాం...
- రైతుల మేలు కోసమే అభిప్రాయసేకరణ...
- రాజకీయ పార్టీల నుంచి కూడా వినతులు తీసుకుంటాం...
- అసెంబ్లీలో చర్చించి,రైతు భరోసాకు విధివిధానాలు రూపొందిస్తాం...
- వనపర్తి రైతు భరోసా సమావేశంలో మంత్రి తుమ్మల

**పెబ్బేరు, జూలై 12 (నిఘా న్యూస్):** చిన్న, సన్నకారు రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం వనపర్తి కలెక్టరేట్‌లో రైతు భరోసా విధివిధానాలపై రైతుల నుంచి అభిప్రాయసేకరణకు రైతు భరోసా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యం వ్యవసాయ రంగానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎంత అవకాశం ఉంటే అంత ఎక్కువ నిధులు వ్యవసాయరంగానికి కేటాయిస్తామన్నారు. రైతు భరోసా పథకం పేద, సన్నకారు రైతులకు ఆదుకునే విధంగా విధివిధానాలు రూపొందించాలని, ఎక్కడో నాలుగు గోడల మధ్య ఉండి రూపకల్పన చేయకుండా ప్రజాక్షేత్రంలో రైతులు అభిప్రాయాలు సేకరిస్తున్నామని అన్నారు. రైతులు అందరూ నిర్భయంగా తమ అభిప్రాయాలను వెల్లడించాలని సూచించారు. అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చ రైతుల అభిప్రాయాలు తీసుకున్న త్వరాత, రాజకీయ నాయకుల అభిప్రాయాలు తీసుకుంటామన తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందరి అభిప్రాయాలపై అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా విధివిధానాలు రూపొందిస్తామని చెప్పారు. రెచ్చగొట్టే మాటలు తిప్పికొట్టాలి. రైతులను రెచ్చగొట్టే విధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి మాటలను తిప్పికొట్టాలని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు కూడా మంచి సూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు. రైతు భరోసాపై ఎలాంటి అపోహలు వద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, లోక్‌సభ సభ్యుడు మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి,కలెక్టర్, వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

## సంతోష్ నగర్ లో పర్యటించిన ఎమ్మెల్యే.



సంతోష్ నగర్, జూలై (నిఘా న్యూస్): సంతోష్ నగర్ డివిజన్ పరిధిలోని ఓవైసీ నగర్ లో యాకుత్ పుర ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్ పర్యటించారు. స్థానికంగా ఉన్న మసీదుల్లో ప్రత్యేక జుమ్మా ప్రార్థన నిర్వహించారు. అనంతరం స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా సమస్యను అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు.



**నారాయణపేట జిల్లాలో శుక్రవారం ఆపరేషన్ ముస్కాన్ బృందం దాడులు నిర్వహించి 05 మంది బాలకార్మికులను పట్టుకోవడం జరిగింది. ఈ నెలలో ఇప్పటివరకు 21 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది వీరిలో 20 మంది బాలికలు, ఒక బాలుని పట్టుకోవడం జరిగింది. వీరంతా బట్టల షాపులలో, కిరాణం షాప్, మెకానిక్ షాప్ లో, హొటళ్లలో, పత్తి చేలలో బాలకార్మికులుగా పని చేయుచున్నారు.**

*-నారాయణపేట, జూలై 12 (నిఘా న్యూస్):*


## బోనాల ఏర్పాట్లు పరిశీలించిన కార్పొరేటర్



ముసారాంబాగ్, జూలై 12 (నిఘా న్యూస్): ముసారాంబాగ్ డివిజన్ పరిధిలోని ఆలయాల వద్ద కొనసాగుతున్న బోనాల జాతర ఏర్పాట్లను డివిజన్ బీ జే పీ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పరిశీలించారు. అన్ని ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే శానిటేషన్ పనులు పూర్తి చేశామని తాత్కాలిక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయుచున్నామని తెలిపా

## ఉప్పల్ ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్





**ఉప్పల్, జూలై 12 (నిఘా న్యూస్):** ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి ఆధ్వర్యంలో ఉప్పల్ రింగ్ రోడ్ లో గురువారం రాత్రి ముమ్మరంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మొత్తం 14 మంది దొరికారు. వీరిపై డిడి కేసులు నమోదు చేశారు. ట్రాఫిక్ సీఐ లక్ష్మిమాధవి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, మద్యం సేవించి వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని ఉప్పల్ ట్రాఫిక్ సీఐ లక్ష్మీ మాధవి తెలిపారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో సీఐ సూర్య నాయక్, ఎస్సై ఉదయ భాస్కర్,కానిస్టేబుల్స్ శ్రీకాంత్,నరేందర్, అనిల్, శేషి, మల్లేష్ యాదవ్,యాలాద్రి,కిరణ్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పై విద్యార్థులకు అవగాహన సదస్సు..



**తూప్రాన్, జులై 12 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘం పరిధిలోని బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో మున్సిపల్ శాఖ వారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ ఆదేశాల మేరకు వెట్టర్ బోర్న్ డిసీసెస్ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వాటి నిర్మూలనకు కావాల్సిన చర్యలను విద్యార్థులకు అబ్బ గాహన కల్పించారు. మరియు డెంగ్యూ వ్యాధికి సంబంధించి దోమలను ఎలా నివారించాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహినిద్దీన్, మున్సిపల్ సీనియర్ అకౌంటెంట్ సంతోషి రాణి, సానిటరీ ఇన్స్పెక్టర్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ చింతల మధు, వార్డఫీసర్ భాస్కర్, గొల్ల భాస్కర్, స్వప్న, జవాన్లు వెంకటేష్, వినోద్ లు పాల్గొన్నారు.

# అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసాపై తుది నిర్ణయం

- రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకే అభిప్రాయ సేకరణ
- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**వనపర్తి, జూలై 12 (నిఘా న్యూస్):** అన్నదాతల అభిప్రాయాల మేరకే రైతు భరోసాపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర అన్నారు.రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకొని పంటసహాయం ఏ విధంగా చేస్తే బాగుంటుందనే అభిప్రాయం స్వయంగా రైతుల నుండి తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రైతుల ముందుకు వచ్చారని ఆయన అన్నారు. క్యాబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా అభిప్రాయ సేకరణలో భాగంగా శుక్రవారం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతులతో వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి, ఉమ్మడి జిల్లా శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికినీ వ్యవసాయ రంగాన్ని, చిన్న, సన్నకారు రైతులను కాపాడుకునేందుకు, రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కృషి చేస్తుందన్నారు. అయితే ఇది రైతు ప్రభుత్వం కాబట్టి రైతు భరోసా కార్యక్రమాన్ని ఏ విధంగా అమలు చేయాలి, ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలి, కౌలు రైతులకు ఏ విధంగా న్యాయం చేయాలి అనే విషయాలను రైతుల ద్వారా అభిప్రాయాలు స్వీకరించి శాసన సభలో పెట్టి అందరి ఆమోదంతో విధివిధానాలు ఖరారు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వనరులు, సంపదను, ప్రజా సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి వినియోగిస్తామని, ప్రజలు, రైతులు ప్రత్యక్షంగా, పరోక్షంగా తమ కష్టార్జితం నుంచి చెల్లించిన పన్ను, వివిధ రంగాల ద్వారా ప్రభుత్వానికి సమకూర్చిన ఆదాయం ద్వారా ప్రజల కష్టానికి న్యాయం చేస్తామని అన్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతు సంక్షేమం కోసం స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళదామని అన్నారు.రైతు భరోసా పథకంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా రైతులు, శాస్త్రవేత్తలు, వివిధ రంగాలలో నిపుణులు, వివిధ వర్గాల అభిప్రాయాలు, సూచనలు తీసుకొని రైతు సంక్షేమం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజల ఆలోచనను పరిగణలోకి తీసుకుని రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రజా రంజకంగా పాలన సాగించడం జరుగుతుందని, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడే విధంగా రైతు భరోసా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో కష్టాలకు ఓర్చి, చెమటోడ్చి పంట పండించే రైతుకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న మరో కమిటీ సభ్యుడు రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, హౌజింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులను రాజు చేయాలనే చిత్తశుద్ధితో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం కార్యాచరణ చేపడుతుందన్నారు. రైతు భరోసాను ఏ విధంగా అమలు చేస్తే బాగుంటుందో రైతులనే అడిగి తెలుసుకునేందుకు, రైతుల అందరి అభిప్రాయానికి అనుగుణంగా రైతు భరోసాపై తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందన్నారు. వంద ఎకరాల భూస్వాములకు, పోరంబోకు, కొండలు, గుట్టలు, లే అవుట్లు అయిన వాటికి సైతం రైతు భరోసా ఇవ్వాల.. వద్దా అని మీ అభిప్రాయం చెప్పల్సిందిగా రైతులను సూచించారు. రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడే నాటికి 8 లక్షల కోట్లు అప్పు ఉన్నదని, రైతులకు న్యాయం చేయాలి, రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అందుకు ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికను రైతుల అభిప్రాయం మేరకు రూపొందించాలని రైతు భరోసా అభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రణాళికా





సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 10 ఎకరాల కంటే తక్కువ ఉన్న రైతులు 90 శాతంకు పైగా ఉన్నారని వారందరికీ రైతు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా ఎవరైతే ఆర్థికంగా బాగున్నారో అలాంటి రైతులు స్వచ్ఛందంగా రైతుభరోసా వదులుకోవాలని సూచించారు.అనంతరం రైతుల అభిప్రాయాలను మండలాల వారీగా, జిల్లాల వారీగా అడిగి వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. ఇందులో అత్యధిక మంది రైతులు ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకొని వాటికి10 ఎకరాల వరకు రైతు భరోసా ఇవ్వాలని సూచించారు. కష్టపడి పంట పండించే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇవ్వాలి తప్ప వందల ఎకరాలు ఉన్నవారికి, ఇప్పటికే వెంచర్లు అయిన వాటికి, కొండలు, గుట్టలకు, ఇంకం ట్యాక్స్ పరిధిలో ఉన్న వారికి రైతు భరోసా ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. కౌలు రైతులకు సైతం రైతు భరోసా ఇవ్వాలని అదే సమయంలో రైతుకు సైతం ఇవ్వాలన్నారు. సబ్సిడీ పై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, యంత్రాలు ఇవ్వాలని, రైతు భరోసాతో పాటుగా పంటకు అదనంగా బోనస్ చెల్లించాలని కొంతమంది రైతులు కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. మరికొంత మంది రైతులు మాట్లాడుతూ రైతు భరోసాకు బదులుగా పంట గిట్టుబాటు ధరకు అదనంగా బోనస్ చెల్లిస్తే రైతులు వ్యవసాయంపై ఎక్కువ దృష్టి పెడతారని సూచించారు.కమిటీలో రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు శాసన సభలో పెట్టి చర్చించి, చట్ట సభ ద్వారా తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కమిటీ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్రానికి కేంద్రం నుండి రావాల్సిన నిధులు తీసుకురావడానికి కృషి చేస్తానని చెప్పారు.ఒక కుటుంబంలో 10 ఎకరాల భూమి ఉన్న రైతుల వరకు రైతు భరోసా ఇవ్వాలని మెజారిటీ రైతులు అభిప్రాయాన్ని తాను గౌరవిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ శాసన సభ్యులు కే. రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రఘునందన్ రావు, మహబూబ్ నగర్ కలెక్టర్ విజయెందిరా బోయి, వనపర్తి కలెక్టర్ సంచిత్ గంగ్వార్, నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, నారాయణ పేట కలెక్టర్ సీక్త పట్నాయక్, అదనపు కలెక్టర్లు, రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు హాజరయ్యారు.

## అశోక్ నగర్ లో కృంగిపోయిన డ్రైనేజీ పైప్ లైన్ ను వెంటనే మరమ్మత్తులు చేయాలి

### మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్



**మల్లాపూర్, జూలై 12 (నిఘా న్యూస్):** మల్లాపూర్ అశోక్ నగర్ లో కృంగిపోయిన డ్రైనేజీ పైపులైన్ ను వెంటనే మరమ్మతులు చేపట్టాలని మల్లాపూర్ 5 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో డ్రైనేజీ పైప్ లైన్ కృంగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కప్పర సాయికిరణ్ గౌడ్ కృంగిపోయిన డ్రైనేజీ పైప్ లైన్ ను స్థానిక నేతలు ప్రజలతో కలిసి పర్యవేక్షించారు.స్థానిక ప్రజలు తమ పడుతున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. డ్రైనేజీ కుంగిపోయిన విషయాన్ని స్థానిక ఏ ఈ దృష్టికి తీసుకువచ్చి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వరద నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వర్మ, జోష్, మొసలి శ్రీనివాస్ రెడ్డి, పవన్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ప్రభుత్వ విప్ అదిశ్రీనివాస్..

**వేములవాడ, జూలై 12 (నిఘా న్యూస్):** రాజేందర్ వేములవాడ.. మల్కపేట గ్రామంలో అద్దాల ప్రవళిక w/o.మల్లేష్ కు ముఖ్య మంత్రి సహాయనిధి నుండి 11500 రూపాయలు చెక్ ఈరోజు మల్కాపేట లో ఇవ్వడం జరిగింది లిలి ఈ కార్యక్రమం లో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొర్ర రవీందర్,జిల్లా మండల నాయకులు, బోయిని దేవరాజు చల్ల కార్తీక్,గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, వినయ్ గౌడ్ వెంకటేష్ కుంట, ఎదురుగట్ల అంజయ్య సాగర్ల శ్రీను శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విశాఖ నగరం పై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్



**విశాఖపట్నం, జూలై 12 (నిఘా న్యూస్):** విశాఖ నగరం పై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.అధికారం చేపట్టిన నెల రోజుల తర్వాత చంద్రబాబు విశాఖలో అడుగుపెట్టారు. విశాఖ అభివృద్ధి అజెండాగాతన పర్యటన కొనసాగించారు. తొలి పర్యటనలోనే భోగాపురం విమానాశ్రయ పనులను పర్యవేక్షించారు. అలాగే శాశ్వత తాగునీటి సమస్య పరిష్కరించే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకాన్ని సమీక్షించారు. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా ఫిన్ టెక్ జోన్ గా అభివృద్ధి చేయాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం.

## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాలకు ఇనుప బీరువాల వితరణ



**కారేపల్లి, జూలై 12 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి నరసింహారావు, ధన లక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు చెరుకూరి వేణుమాధవ్ సహకారంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇనుప బీరువాలను వితరణగా అందజేశారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామస్తులు మేదరమట్ల ప్రేమ్ చందు, తాత వెంకటేశ్వర్లు, తాతా రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జవాన్లకు పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ కి విన్నవించిన తెలంగాణ ఎక్స్ పారా మిలటరీ అసోసియేషన్



**హైదరాబాద్, జూలై 12 (నిఘా న్యూస్):** తెలంగాణ ఎక్స్ పారా మిలటరీ అసోసియేషన్(సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్, సిఐఎస్ఎఫ్, ఐటిబిపి ఎస్ ఎస్ బి, అస్సాం రైఫిల్స్) తరపున శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. దేశవ్యాప్తంగా సర్వీసులో, పదవీ విరమణ అయి ఉన్న జాతీయ భద్రత (సీఏపీఎఫ్) బలగాల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రికి వివరించి, మెమోరాండం సమర్పించారు. ముఖ్యంగా 2004 జనవరి ఒకటి తర్వాత భర్తీ అయిన జవాన్లకు పెన్షన్ రద్దు చేయడం జరిగిందని,వారికి పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేశారు. దేశంలో ప్రతి రాష్ట్రంలో సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని,దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో సిజిహెచ్ఎస్ డిస్పెన్సరీస్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. అన్ని ఆర్మ్డ్ ఫోర్స్ జవాన్లకు ఇస్తున్నట్లుగా సిఐఎస్ఎఫ్ జవాన్లకు కూడా కేంద్ర లిక్కర్ మేనేజ్మెంట్ సిస్టంలో భాగస్వామ్యం చేయాలని, డిఫెన్స్ జవాన్లకు ఇస్తున్న సదుపాయాలను ఆర్మ్డ్ ఫోర్స్ జవాన్లకు కూడా కల్పించాలని వారు కోరారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూర సైదయ్య గౌడ్, ముఖ్య సలహాదారు ఏ. వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ఎం. దేవేందర్, ట్రెజరర్ బి.జంగయ్య,నాయకులు బషీర్ మియా, కె.యాది రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### దేవాలయాల పునర్నిర్మాణం పై..

## అంబర్ పేట దేవస్థాన సేవా సమితి నిర్లక్ష్యం

- ఎన్నికలకు ముందు నిర్మాణంపై హామీ.. తీరా గెలిచాక మొండి చెయ్యి
- ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నా అంబర్ పేట గ్రామస్తులు



**అంబర్ పేట్, జూలై 12 (నిఘా న్యూస్):** అంబర్ పేట గ్రామంలో ఏళ్ల క్రితం నిర్మించిన ప్రస్తుతం శిథిలావస్థకు చేరిన బుర్జుగల్లీలోని హనుమాన్ దేవాలయం, గాంధీ బొమ్మ ఎదురుగా ఉన్న పోత లింగన్న దేవాలయం( బొడ్రాయి) పునర్నిర్మాణ పనులను దేవస్థాన సేవా సమితి పూర్తిగా విస్మరించిందనే ఆరోపణలు సర్వత్ర వెల్లు వెత్తుతున్నాయి. గతంలో దేవస్థాన సేవా సమితికి ఎన్నికైన పలు కమిటీలు ఈ రెండు దేవాలయాల పునర్నిర్మాణపై ఇచ్చిన హామీలను తుంగలో తొక్కాయి. 2023 మార్చిలో ఎన్నికైన త్రిశూలం (శంకర్ గౌడ్) ప్యానల్ సైతం ఎన్నికలకు ముందు తమను గెలిపిస్తే ఎన్నికైన వెంటనే హనుమాన్, బొడ్రాయి దేవాలయాలు పునర్ నిర్మిస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. ఈ ప్యానల్ గెలిచి 15 నెలలు గడుస్తున్న ఈ రెండు దేవాలయాల వైపు కన్నెత్తి చూడలేదని అంబర్ పేట గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దాదాపు 100 ఏళ్ల క్రితం నిర్మించిన బుర్జుగల్లీలోని హనుమాన్ దేవాలయం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని కూలిపోవడానికి సిద్ధంగా ఉందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా అంబర్ పేట ప్రధాన రహదారిపై ఉన్న పోత లింగన్న దేవాలయం ఫ్లైఓవర్ నిర్మాణ పనులతో పూర్తిగా భూమిలోకి కుంగిపోయిందని గ్రామస్తులు తెలిపారు. ఈ పోత లింగన్న దేవాలయాన్ని పునర్ నిర్మించి బొడ్రాయి పండుగను ఘనంగా జరుపుతామని చెప్పిన దేవస్థాన సేవా సమితి ఆ దిశగా అడుగులు వేయడం లేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. దసరా, బోనాల పండుగలు వచ్చినప్పుడు, దేవస్థాన సేవాసమితికి ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే కమిటీకి ఈ రెండు దేవాలయాలు గుర్తుకొస్తాయని, ఆ తర్వాత కమిటీ ఆ దేవాలయాల పునర్ నిర్మాణం పై దృష్టి సారించడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలు,పూజలు, హోమాల సందర్భంగా భక్తుల నుండి అంబర్ పేట దేవస్థాన సేవాసమితికి పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్న ఇచ్చిన హామీ ప్రకారం రెండు దేవాలయాల పునర్ నిర్మాణం పై దృష్టి సారించకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా దేవస్థాన సేవాసమితి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అంబర్ పేట గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చిలుకానగర్ బిజెపి అధ్యక్షులు గోనే శ్రీకాంత్ జన్మదిన సందర్భంగా..





### ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమం

**చిలుకానగర్, జూలై 12 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు గోనె శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా వారి మిత్ర బృందం ఉచిత వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని జయప్రదం చేశారు. చుట్టుపక్కల ఉన్న కాలనీ వాసులు పేద మధ్య తరగతి ప్రజలు వారి ఆరోగ్య సమస్యలను వైద్యులకు వివరించారు. వారి సమస్యలు తెలుసుకున్నా వైద్యులు వారికి కావాల్సిన పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈ సందర్భంగా గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు దాదాపు 350 మంది వరకు వైద్య పరీక్షలు చేయించుకున్నారని అనంతరం నిర్వహించిన అన్న ప్రసాదం కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్ని జయప్రదం చేశారని అన్నారు. డివిజన్ లోని ప్రజలు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు చూపించిన అభిమానం మరువలేనిది అని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. నా పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన నా మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గోనె అంజయ్య, భరత్ రెడ్డి, కావాలి నర్సింహ్మా కృష్ణ, బొమ్మ రమేష్, పైడిపాల సాయిలు నిర్వహకులు కొట్టం ఉపేందర్ రెడ్డి, దప్పు దత్తసాయి, రామరాజు, వేంకటేష్ యాదవ్, రాచకొండ శివకుమార్, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్, నాంపల్లి అశోక్, బిజెపి, బిజైవైయం మరియు ఓం యూత్, భగత్ సింగ్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ఏసర్ తో జతకట్టిన ఇండ్కల్



**హైదరాబాద్, జూలై 12 (నిఘా న్యూస్):** మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశంలోని ప్రముఖ సాంకేతిక సంస్థ అయిన ఇండ్కల్ టెక్నాలజీస్ ప్రముఖ గ్లోబల్ ఐసీటీ దిగ్గజం ఏసర్ సంస్థతో ట్రేడ్మార్క్ లైసెన్సింగ్ ఒప్పందం కింద స్మార్ట్ ఫోన్ మార్కెట్లోకి ప్రవేశించినట్లు ఇండ్కల్ టెక్నాలజీస్ సీఈఓ ఆనంద్ దూబే శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం, ఇండ్కల్ భారత దేశంలో ఏసర్ బ్రాండ్ క్రింద స్మార్ట్ ఫోన్ల రూపకల్పన, తయారీ, పంపిణీ చేస్తుందన్నారు. ఏసర్ గ్లోబల్ స్ట్రాటజిక్ అలయన్సెస్ వీపీ జేడ్ జౌ మాట్లాడుతూ ఈ పరికరాలు దేశ వ్యాప్తంగా ఇ-కామర్స్ ప్లాట్ఫామ్లు, ఆఫ్లైన్ రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉంటాయన్నారు.

## మధ్యాహ్న భోజనం రుచి చూచిన కలెక్టర్ :



**విశాఖపట్నం, జూలై 12 (నిఘా న్యూస్):** విశాఖపట్నం నియోజకవర్గంలోని మల్కాపురం జీవీఎంసీ హై స్కూల్లో కలెక్టర్ ఎం.ఎన్ హరేంద్ర ప్రసాద్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు.త్రినాధపురం స్కూల్లో కూడా మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం విషయంలో కచ్చితంగా నాణ్యత పాటించాలని నిర్వాహకులను ఆదేశించారు.కార్యక్రమంలో ఏపీసి కోఆర్డినేట

## బదిలీల పదోన్నతుల ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం



**మోత్కూరు, జూలై 12 (నిఘా న్యూస్):** మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీల పదోన్నతుల్లో వెళ్లిన ఉపాధ్యాయులకు శుక్రవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ మాట్లాడుతూ ఎంతో కాలంగా ఈ పాఠశాలలో పనిచేసి విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్న ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో పదోన్నతి పై వెళ్లిన మన్నే అగ్గి రాములు, టి.ఉప్పలయ్య,ఏ.రామానుజమ్మ బదిలీపై వెళ్లిన సిహెచ్ స్వప్న, కే.నాగలక్ష్మి,బి.వీరాచారి, పి.కృష్ణ, వి.నరేష్ లను పాఠశాల తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగమల్లు, జి.వెంకటేశ్వర్లు, బండారు మల్లయ్య, వి.యాదయ్య, దర్శనం వెంకన్న, చిరుమర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు నిత్యవసర వస్తువులు, బియ్యం పంపిణీ.



**కారేపల్లి, జూలై 12 (నిఘా న్యూస్):** కారేపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి గత 6 నెలలుగా వేతనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న సింగరేణి గ్రామపంచాయతీ టిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ ఆర్థిక సాయంగా 50 కేజీలు బియ్యం, నిత్య అవసర సరుకులు ఇచ్చి పారిశుధ్య కార్మికులకు ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో లచ్చయ్య, కొమరయ్య, సుల్తానా, యాదగిరి, ఉమా, పద్మ, శ్రీను, తిరపయ్య, అచ్చయ్య, గౌతం పాల్గొన్నారు.

## ఆరోగ్యంతోనే పనులలో ఏకాగ్రత

### డిప్యూటీ సివిల్ సర్జన్ డా.వై.పవిత్ర



**తాండూరు, జూలై 12 (నిఘా న్యూస్):** ఆరోగ్యంగా ఉంటేనే పనులలో ఏకాగ్రత కుదురుతుందని డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ వై. పవిత్ర వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో వంట నిర్వాహకులకు, ఇతరత్రా సిబ్బందికి తనతో పాటు, డాక్టర్ గోపాల్, డాక్టర్ శ్రీకాంత్ వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించడం జరిగిందని వివరించారు. రెండు రోజులపాటు వైద్య సిబ్బంది ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు సందర్శించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా వంటగది, భోజనశాల పరిసరాలను పరిశీలించడం జరిగిందని వెల్లడించారు. వంటగది, భోజనశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. వర్షాకాలం కొనసాగుతుంది కావున కార్మికులందరూ, ప్రజలందరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించవలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అందరూ ఆరోగ్య నియమావళి పాటించి, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణి అమృత, ఆరోగ్య కార్యకర్త శారద, ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ వెంకటలక్ష్మీనారాయణ మృతి ప్రజా ఉద్యమాలకు పోరాటాలకు తీరని లోటు

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**కొనిజర్ల, జులై 12 (నిఘా న్యూస్):** మండల పరిధి అమ్మపాలెం గ్రామానికి చెందిన సిపిఐ నాయకుడు మాజీ ఎంపీటీసీ,సొసైటీ డైరెక్టర్ కామ్రేడ్ గుణగంటి వెంకట లక్ష్మీనారాయణ మృతి ప్రజా ఉద్యమాలకు, పోరాటాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు.గురువారం రాత్రి వెంకట లక్ష్మీనారాయణ అనారోగ్యంతో తన స్వగృహంలో మృతి చెందారు. ఆయనకి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.వెంకట లక్ష్మీనారాయణ మృతి చెందారనే వార్త తెలిసి అమ్మపాలెం గ్రామంలో ఉంచిన వెంకట లక్ష్మీనారాయణ పార్థివ దేహాన్ని శుక్రవారం సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సందర్శించి వెంకట లక్ష్మీనారాయణ పార్థివ దేహం పై పార్టీ జెండాను కప్పి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ, సామాజిక ఉద్యమాలలో,మండల,గ్రామ సమగ్ర అభివృద్ధికి జరిగిన పోరాటాలలో వెంకట లక్ష్మీనారాయణ పాత్ర గొప్పదని జీవితాంతం ఎర్రజెండా చేతబట్టి ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారన్నారు.సిపిఐ నాయకత్వంలో కామ్రేడ్ వెంకట లక్ష్మీనారాయణ అనేక పోరాటాలలో ముందుండి పని చేశారని వారి మృతి సిపిఐ ఉద్యమానికి తీరని లోటని వారి ఆశయ సాధన కోసం రానున్న కాలంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రబాబు, జమ్మల జితేందర్ రెడ్డి, తోట రామాంజనేయులు, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా నాయకులు తాటి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి వేములకొండ రమేష్, జిల్లా సమితి సభ్యులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, పివి రావు, వెంపటి పరశురాములు, మనిగ కోటేశ్వరరావు, కంపసటి వెంకన్న, తోటపల్లి సీతారాములు, తండు సోమయ్య, మేకల రవి, కట్ల సత్యం, యాస వెంకటేశ్వర్లు, గడల శీను, అచన శీను,మాచర్ల నాగభూషణం, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి అన్నారపు కనకయ్య, బొంతు రాంబాబు, భూక్య వీరభద్రం, బుగ్గవీటి సరళ, మెరుగు సత్యనారాయణ, తాళ్లపల్లి కృష్ణ, చెరుకుపల్లి కుటుంబరావు, అన్నారాపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, తదితరులు వెంకటలక్ష్మి నారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## మెగాగ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల వరకు వరకు అధ్వానమైన బీటీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి.

### సిపిఎం పోరుబాటలో డిమాండ్.




**వలిగొండ, జూలై 12 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని సుంకిశాల పరిధిలో ఉన్న మేఘా గ్యాస్ కంపెనీ నుండి సుంకిశాల గ్రామం వరకు అద్వానంగా మారిన రెండు కిలోమీటర్ల మేరకు బీటీ రోడ్డును పునర్నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సుంకిశాల గ్రామంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య లు మాట్లాడుతూ సుంకిషాల గ్రామ పరిధిలో ఉన్న మేఘా గ్యాస్ కంపెనీ నుండి సుంకిషాల గ్రామం వరకు గల బీటీ రోడ్డు రెండు కిలోమీటర్లలోపు పూర్తిగా ధ్వంసం అయ్యిందన్నారు ఈ రోడ్డుపై ఏర్పడిన గుంతలల్లో రోడ్డుపై ప్రయాణం చేసే సుంకిషాల, పులిగిల్ల, గోళిగూడం కు చెందిన ప్రయాణికులు ప్రజలు గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారని వెంటనే బీటీ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు గత రెండు పర్యాయాలు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డి ఎన్నిసార్లు ప్రజల నుంచి విజ్ఞప్తులు చేసిన సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన పట్టించుకోలేదని దీంతో రోడ్డు ఈ అద్వానమైన పరిస్థితి వచ్చిందన్నారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలోనైనా స్థానికంగా భువనగిరి ఎమ్మెల్యేగా ఉన్న కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే స్పందించాలని ఈ రోడ్డు వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. అదేవిధంగా సుంకి శాల గ్రామం నుండి వెలువర్తికి వెళ్లే బీటీ రోడ్డు గుంతల మయమయిందని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోరుబాట కార్యక్రమం లో భాగంగా ఈనెల 25 నుండి 30 లోపు మండల వ్యాప్తంగా ఏర్పడిన సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ముట్టడి నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ సహాయ కార్యదర్శి మంగ బాలయ్య,మాజీ ఉపసర్పంచ్ చెరుకు జంగయ్య,సిపిఎం సీనియర్ నాయకులు గుర్రం సత్తిరెడ్డి, పబ్బతి గాని సత్తయ్య పోలేపల్లి పెద్ద స్వామి,మొగిలిపాక బొందయ్య, పోలేపల్లి రాములు,నారకట్పల్లి ఎల్లయ్య,ఈర్లపల్లి మల్లేశం, ఎడవెల్లి రాములు,ఈర్లపల్లి నరసింహ,పోలేపల్లి ముత్యాలు, మొగిలిపాక సత్తయ్య,దేశపాక శేఖర్, వరకాంతం నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసాపై కాలయాపన చేసేందుకే అభిప్రాయ సేకరణ

- రైతుల ముసుగులో కాంగ్రెస్ నాయకుల నాటకాలు
- జిల్లా బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్



**వనపర్తి, జులై 12 (నిఘా న్యూస్):** రైతు భరోసాపై పరిమితి, కాలయాపన చేసేందుకే అభిప్రాయ సేకరణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని జిల్లా బీఆర్ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతుల ముసుగులో ఎంపిక చేసిన కాంగ్రెస్ నాయకుల అభిప్రాయాలు మాత్రమే సేకరించారని, రైతులను మాత్రం బయట కూర్చోబెట్టి ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకూ,సాగు అవుతున్న ప్రతీ గుంటభూమికి రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు చేసిన అవమానం పట్ల ప్రభుత్వం స్పందించి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నదని చెప్పారు. రైతు భరోసాపై అభిప్రాయ సేకరణలో బాగంగా ఉమ్మడి జిల్లా రైతుల సమావేశం ఒక ప్రహసనంగా,మొక్కుబడిగా నిర్వహించారని, వ్యక్తిగతంగా రైతుల దగ్గరకు వెళ్లి అభిప్రాయాలు సేకరించాల్సిన సబ్ కమిటీ అత్యంత భద్రత నడుమ నిర్వహించిందన్నారు. రైతుల ముసుగులో నిర్ణయించిన సబ్ కమిటీ కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల, ప్రభుత్వ మద్దతుదారుల అభిప్రాయాలు విని ముగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సబ్ కమిటీ రైతుల ముఖాముఖి సంభాషణలు బయటి ప్రపంచానికి తెలియ జేసే జర్నలిస్టులపై ఆంక్షలు విధించి లోపలికి అనుమతించక పోవడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగ వ్యతిరేకిస్తుందన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం సాగులో ఉన్న భూమికి, రాష్ట్రంలో ఎన్ని ఎకరాలు రైతుకు ఉంటే అన్ని ఎకరాలకు, వర్షాకాలం, యాసంగి రెండు పంటలకు ఏకారాకు రూ.7500 చెల్లించాలని కోరారు. ప్రభుత్వంలో వ్యవసాయానికి సంబంధించిన సమాచారం అంతా ఉన్నా కేవలం రైతు భరోసా ఇచ్చేందుకు కాలయాపన చేయడం రైతులకు ద్రోహం చేసినట్లే అవుతుందన్నారు. రైతులు తమ సాదక బాధలు చెప్పి పరిష్కారం కోసం వస్తె అనుమతి లేదని ఆరుబయట రైతులను అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో విద్యార్థులు,నిరుద్యోగులు తమ ఉద్యోగాల కోసం నిరసనలు, ధర్నాలు చేస్తున్నారని, పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు తమ జీతాల కోసం అల్లాడుతున్నారని గుర్తు చేశారు. రైతు భీమా, రైతు బంధు, రైతు రుణ మాఫీ అందక కరువుతో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తున్నదని విమర్శించారు.రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కాంట్రాక్టు ఉద్యోగులు జీతాలు లేకుండా అల్లాడిపోతున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజలు ఉద్యమించే సమయం ఆసన్నమైంది అన్నారు. రైతులను నట్టేట ముంచేందుకు హెలికాప్టర్లలో ప్రయాణిస్తూ ఏసి రూముల్లో కూర్చుని అభిప్రాయ సేకరణ పేరిట ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు పరిమితి లేకుండా సాగులో ఉన్న ప్రతీ గుంటకు రైతు భరోసా ఇవ్వాలని, కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు భీమా సౌకర్యం కల్పించాలని, షరతులు లేకుండాహ రూ.2లక్షల ఋణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులు, ప్రజా సంఘాల మద్దతుతో బీఆర్ఎస్ ఆధ్వర్యములో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు.

# పట్టా పుస్తకంలోనే భూములు

- ప్రభుత్వ సొమ్ము రూ.లక్షల్లో మాయం
- అధికార నిర్లక్ష్యంతోనే భూమి లేకున్నా పట్టా పుస్తకాలు
- ఉసిరికాయలపల్లి రెవెన్యూ లో భూముల మాయాజాలం




**కారేపల్లి, జులై 11 (నిఘా న్యూస్):** భూ దందాలు అంటే రాష్ట్రవ్యాప్తంగా పేరుగాంచింది కారేపల్లి మండలం. భూములు లేకపోయినా పర్వాలేదు పట్టా పుస్తకం ఉంటే చాలు అన్న రీతిలో భూ దందాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నాయి. అధికారులే అది ఒక మహాసముద్రం అని పేర్కొంటున్న ఉసిరికాయలపల్లిలో సర్వేనెంబర్ కూడా 548 రెవెన్యూ భూముల వ్యవహారం. వారసత్వ భూములు సాదా బైనామా అంట భాగ్యనగర్ తండాకు చెందిన రెవెన్యూ విభాగం, కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన ఓ వ్యక్తి అన్నదమ్ములకు ఉన్న కాస్త కూసో భూమిని పంచుకున్నారు. లెక్క ప్రకారం వారసత్వ భూములకు సాదా బైనామా దరఖాస్తు చేయాల్సిన పనిలేదు. కానీ ఈ ప్రబుద్ధుడు కంప్యూటర్ పై పరిజ్ఞానం ఉన్న ఇతడు భూమి లేకుండా ఏం చెక్క సుమారు 30 ఎకరాల పైచిలుకు పట్టా పొందాడు అంటే అతిశయోక్తి కాదు. రైతుబంధు.. కోసమే అధికారుల ప్రోత్బలంతో 30 ఎకరాల పట్టా పొందిన ఈ మహానుభావుడు సర్కారు నుంచి వచ్చే రైతుబంధును తన ఖాతాలో వేసుకుంటున్నాడు. రాష్ట్ర గవర్నమెంటు అందించే రూ. మూడు లక్షలు, ఈ ప్రబుద్ధుడి భూమి 8 మంది పేరుతోనే ఉండటంతో సెంట్రల్ గవర్నమెంట్ ఒక్కరికి 2000 చొప్పున అవి 16,000 పొందుతున్నాడు. భూమి ఒకరిది పైసలు మరొకరిది భూములు మాత్రం ఎక్కించుకున్న ఆ భూములు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఈ ప్రబుద్ధులది. భూములు లేకున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందించే పరిహారం కోసమే పక్కదారి పట్టి ఈ పట్టా పుస్తకాలు చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ సర్వే నెంబర్లపై లెక్క తేలిస్తేనే ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 548/139, 548/21/2/1/2, 548/239/అ/1/2, 548/139/అ/1/1 ఈ సర్వే నెంబర్ లపై దృష్టి సారిస్తే కోట్ల విలువచేసే భూములు వెలుగులోకి వస్తాయి. అంతేకాకుండా గిరిజన ప్రాంతంలో ఉన్న ఈ సర్వే నెంబర్లలో గిరిజనేతరులకు సైతం పట్టాలు చేయడం విశేషం. ఇంకేముంది ఏం చెక్క ఏడాదికి రెండు దాఫాలు ప్రభుత్వ ఫలాలు పొందుతూ దర్జాగా జీవిస్తున్నారు. అధికారులు లెక్కలు మీకే ఎరుక భూములు ఆక్రమించి దర్జాగా పట్టాలు చేసుకున్న లెక్కలు చెప్పే వారి కంటే చూసే రెవెన్యూ అధికారులకే ఎక్కువ ఎరుక. మరి ఈ లెక్కలపై సర్వేలు చేసి లెక్కలు బయటకు తీస్తారా, అక్రమ పట్టాదారులకు కొమ్ము కాస్తారా అనేది తేల నుంది.

# గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు

### డాక్టర్.సయ్యదా గౌసియా మహానూర్ ఫాతిమా



**హైదరాబాద్, జూలై 12 (నిఘా న్యూస్):** మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకుని, ఆరోగ్య సూత్రాలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ సయ్యదా గౌసియా మహానూర్ ఫాతిమా వెల్లడించారు. బార్కస్ క్లస్టర్ పరిధిలోని బండ్లగూడ పరిధిలోని జి.ఎం ఛావ్ ని బస్తీ దవాఖానా లో డాక్టర్ సయ్యదా గౌసియా మహానూర్ ఫాతిమా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం సోమవారం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. అవసరమైన వారికి తగు మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆరోగ్య నియమావళిని అనుసరించి వారికి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయించుకోవడం తల్లి శిశువుకు ఆరోగ్యకరమని తెలిపారు. తల్లి శిశువు ఆరోగ్యమే తమ లక్ష్యంగా విధులు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. 25 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య సేవలు అందించిన అనంతరం ఓపి విభాగంలో సాధారణ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగిందని తెలిపారు .50 మంది సాధారణ ప్రజలు, సాధారణ అనారోగ్య సమస్యలతో ఓ.పి విభాగానికి సందర్శించగ వారికి సైతం వైద్య సేవలు అందించడం జరిగిందని పేర్కొన్నారు. వర్షాకాలం కొనసాగుతుంది కావున ఆరోగ్యం పై ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని సూచించడం జరిగిందని వెల్లడించారు.

# నేత కార్మికుల జీవితాలతో రాజకీయాలు చేయవద్దు

- వస్త్ర పరిశ్రమలు నెలకొన్న సమస్యలను పరిష్కరించి వెంటనే
- కార్మికులకు ఉపాధి కల్పించాలి
- మాజీ ఎమ్మెల్సీ
- సిపిఎం కేంద్ర కమిటీ.పోలీట్ బ్యూరో సభ్యులు
- చెరుపల్లి సీతారాములు



**చెరుపల్లి, జూలై 12 (నిఘా న్యూస్):** ఈరోజు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పోలీట్. బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి పాటి రమేష్ సిరిసిల్లలో పర్యటించి ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను పరమార్శించి వారి కుటుంబాలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వం వారిని ఆదుకునేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. జౌలి శాఖ వద్ద జరిగిన కార్మికుల సమావేశంలో కార్మికుల తో మాట్లాడి కార్మికులను కోల్పోవద్దు ఆత్మహత్యలు చేసుకోవద్దని పోరాటాల ద్వారానే అన్ని సాధించుకుంటామని ఎవరు ఆధ్వర్యంలో ఉన్నారు అనంతరం చేనేత జోలి శాఖ ఏడి గారిని కలిసి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు అప్రిల్. పార్క్ వర్కర్ టు ఓనర్ వర్క్ షెడ్లను సందర్శించి పరిశీలించారు. అనంతరం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ప్రధానంగా నాలుగు సమస్యల వలన పూర్తిగా సంక్షోభంలో ఒక కోరికపోయి మొత్తం పరిశ్రమ మూతపడ్డది ప్రధాన సమస్యలు బతుకమ్మ చీరల ఆర్డర్లు ప్రభుత్వం రద్దు చేయడం రెండవది కరెంటు సబ్సిడీ తొలగించడం మూడవది ప్రైవేట్ మార్కెట్ లేకపోవడం నాలుగవది బకాయిలు విడుదల చేయకపోవడం ఈ సమస్యల వలన పరిశ్రమ మొత్తం బందు పడి ఏడు మాసాలని చెప్పిన కార్మికులకు పని లేకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే 9 మంది మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు ప్రభుత్వం వెంటనే దీన్ని రాజకీయ కోణంగా చూడకుండా సమస్యలను పరిష్కరించాలని నూతన పరిశ్రమలు తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు వెంటనే పవర్లూమ్ పరిశ్రమకు ఉచిత విద్యుత్ అందించాలి లేకుంటే గతంలో మాదిరిగా అన్ని కేటగిరీలకు విద్యుత్ సబ్సిడీ కొనసాగించాలి బతుకమ్మ చీరల ఆర్డర్లు. లేకుంటే జనతా వస్త్రాల పథకం ద్వారా ఒక చీర ఒక పంచా సిరిసిల్లలో ఉత్పత్తి చేయించాలి. వర్కర్ టు ఓనర్ వెంటనే పూర్తిచేసి కార్మికులను యజమానులు చేయాలి. వర్కర్ టు ఓనర్ కోసం నిర్మించిన వర్క్ షెడ్లు ఖాళీగా దెబ్బ తింటున్నాయి వెంటనే కార్మికులకు ఉపయోగపడే విధంగా చేయాలని అన్నారు యారన్ సబ్సిడీ విడుదల చేయాలి బతుకమ్మ చీరల పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి కార్మికులకు గత ప్రభుత్వం కొనసాగించిన సంక్షేమ పథకాలన్నీ కొనసాగించాలని ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించి కార్మికులకు ఉపాధి కల్పించి ఆత్మహత్యలు నివారించాలని అన్నారు చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సిరిసిల్లకు వచ్చి సమీక్ష సమావేశం నిర్వహించాలి ఇక్కడి కార్మికులకు మనోధైర్యం కల్పించవలసిన బాధ్యత మంత్రి గారిపై ఉన్నదని అన్నారు ఈ సమావేశంలో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ముశం రమేష్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ సిరిమల్లె సత్యం జవ్వాజీ విమల.సూరం పద్మ అన్నదాస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ కమిటీలకు చెక్కుల పంపిణీ



**కాచిగూడ, జూలై 12 (నిఘా న్యూస్):** ఆషాడ మాస బోనాల ఉత్సవాలని పురస్కరించుకొని అంబర్ పేట నియోజకవర్గంలోని అమ్మవారి ఆలయాల కమిటీలకు చెక్కులను పంపిణీ చేశారు. కాచిగూడ తుల్జా భవన్ లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ లు పాల్గొని మొదటి విడతగా 74 దేవాలయ కమిటీలకు చెక్కులు పంపిణీ చేశారు. రెండో విడతలో 54 చెక్కులను త్వరలో పంపిణీ చేస్తామని వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, పద్మ వెంకట్ రెడ్డి, దూసరి లావణ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్, ఉమా రమేష్ యాదవ్, వై.అమృత,అంబర్‌పేట ఎమ్మార్వో వీరబాయి, హిమాయత్ నగర్ ఎమ్మార్వో సంధ్యా రాణి ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ చరణ్ పై దాడిని ఖండించిన వర్కింగ్ జర్నలిస్ట్ అంగోత్ కుమార్ నాయక్



**కారేపల్లి, జూలై 12 (నిఘా న్యూస్):** హైదరాబాద్ ఓయూ జీ తెలుగు న్యూస్ రిపోర్టర్, వీడియో జర్నలిస్టు పై పోలీసులు దాడి చేయడం పట్ల త్రీవంగా ఖండించిన వర్కింగ్ జర్నలిస్ట్ అంగోత్ కుమార్ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొంటూ జర్నలిస్టులుగా విధులు నిర్వహిస్తున్నారని అటువంటి జర్నలిస్టులపై దాడి చేయడం అన్యాయమని అన్నారు. హైదరాబాద్ ఓయూ లో డీఎస్సీ పరీక్ష వాయిదా కై నిరుద్యోగులు పరీక్ష వాయిదా వేయాలని చేస్తున్న నిరసనలు చేపట్టగా వీడియో తీస్తున్న జర్నలిస్ట్ శ్రీ చరణ్ పై పోలీసుల దాడి అన్యాయమని అన్యాయం అన్నారు. చరణ్ ను ప్రభుత్వం పరామర్శించి జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి జర్నలిస్టుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు మరల జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ ను కలిసిన కుండ భానుచందర్



**మేడ్చల్, జులై 12 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెండవ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రీతమ్ ని గుండ్లపోచం పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ 5వ వార్డు యువనాయకులు కుండ భానుచందర్ కలిసి శు భాకాంక్షలు తెలిపినట్లు భానుచందర్ తెలిపారు. ఈ సందర్భంగా కుండ భానుచందర్ మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడే వారిని గుర్తించి వారికి ఉన్నతమైన పదవులు ఇస్తూ, యువతలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని ఆయన అన్నారు, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ, దళితులకు ఇక్కడ అన్యాయం జరిగిన, ముందుండి వారికి న్యాయం జరిగేంత వరకు కొట్లాడిన యువ నాయకుడు మన ప్రీతమ్ అన్న అని కుండ భానుచందర్ కొనియాడారు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ గా నేడు పదవి బాధ్యతలు చేపట్టిన ప్రీతం అన్న అర్హులైన దళితులందరికీ కార్పొరేషన్ నిధులు ఇవ్వాలని ఆయన తెలిపారు, గత ప్రభుత్వంలో కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకే ఇచ్చారని కుండ బానుచందర్ మండిపడ్డారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ తప్పకుండా రుణాలు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## డీజీపీని కలిసిన ఎన్జీవోలు

**హైదరాబాద్, జూలై 12 (నిఘా న్యూస్):** తెలంగాణ ఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ ఆధ్వర్యంలో జితేందర్ తెలంగాణ డిజిపిగా నియామకం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ డిజిపి ఆఫీస్‌లో పని చేయుచున్న ఉద్యోగులతో పాటు వివిధ ఆఫీసులో పని చేసిన ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరారు. వారు కూడా సానుకూలంగా స్పందించి మీరు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా పని చేయుచున్నారు. మీకు కావాల్సిన భద్రత కల్పించడం మా బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ సెంట్రల్ యూనియన్ అసోసియేట్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, సిటీ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్, భాగ్యనగర్ హౌసింగ్ సొసైటీ సభ్యులు మల్లారెడ్డి,శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సనాతనం ఆత్మ విజ్ఞాన మార్గం

### ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు



**నందికొట్కూరు, జూలై 12 (నిఘా న్యూస్):** భారతీయ సనాతన ధర్మం ఆత్మ విజ్ఞాన మార్గమని, తానెవరో తెలుసుకుని, మృత్యు భయాన్ని తొలగించి, దేహాభిమానాన్ని తొలగించి, నేను దేహము కాదు శాశ్వతమైన పరబ్రహ్మ స్వరూపమని తెలిపేదే భారతీయ ఇతిహాసాలు, పురాణాలు, ఉపనిషత్తుల సారాంశమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం, అల్లూరు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ధార్మిక సభా కార్యక్రమంలో వారు ప్రవచించారు. గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై వీరం నాగేశ్వర రెడ్డి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.సి.నాగలక్ష్మయ్య, అర్చకులు డి.చంద్రశేఖర్, జి.జయరామి రెడ్డి, యం. రత్నాకర్ రెడ్డి, జి.లక్ష్మీదేవమ్మ, వి.లక్ష్మన్న, కె.పి.నాగలక్ష్మయ్య, జి విష్ణు నాయుడు, జి.చిన్నపుల్లన్న, జి. వెంకటేశ్వర్లు, బి.వెంకటరమణ, జి. మద్దిలేటి, ఎం లక్ష్మిరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బీసీ సమాఖ్య జిల్లా ప్రచార కార్యదర్శిగా బలరాముడు



**పశ్చిమగోదావరి/ఉండి, జూలై 12 (నిఘా న్యూస్):** బీసీ సమాఖ్య బలోపేతంలో భాగంగా అఖిల భారత బీసీ సమాఖ్య బడుగు బలహీన వర్గాల పోరాట వేదిక పశ్చిమ గోదావరి జిల్లా ప్రచార కార్యదర్శిగా అరివెల్లి బలరాముడును నియమిస్తూ ఎబిబిఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సత్యవాడ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.గడిచిన ఐదు సంవత్సరాలలో బీసీ సంఘం ఉండి నియోజక వర్గ సోషల్ మీడియా కన్వీనర్ గాను, పశ్చిమగోదావరి జిల్లా బాలల హక్కుల పరిరక్షణ ప్రచార కార్యదర్శిగా,జిల్లా అడ్ హాక్ కన్వీనర్ గా, కళింగ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా అదే విధంగా పలు అనుభంద విభాగాలలో పని చేసి ఉన్నానని తెలిపారు.నాపై నమ్మకంతో నాకు సత్యవాడ శ్రీనివాస్ ఇచ్చిన బాధ్యతను బీసీల బలోపేతానికి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తానని బలరాముడు అన్నారు.బీసీలు అందరూ ఏక తాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బీసి రాష్ట్ర కమిటీ సభ్యులు మూల సురేష్,ఉప్పాడ శ్రీనివాస్, సనపల నాగరాజుతో పాటు పలువురు సభ్యులు బలరాముడికి అభినందలు తెలిపారు.

## గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**పెద్దపల్లి, జూలై 12 (నిఘా న్యూస్):** కాల్వ శ్రీరాంపూర్ మండలం, వెన్నంపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి సదానందం గౌడ్ తాటి చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని ప్రైవేటు హాస్పటల్‌కు తరలించారు. సదానందం గౌడ్‌ను ప్రభుత్వం గుర్తించి ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సదానందం గౌడ్ వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. అతని పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. వైద్యులు అతని గాయాలకు శస్త్ర చికిత్స చేయవలసి ఉంటుందని తెలిపారు. చికిత్స ఖర్చులు అధికంగా ఉండటంతో, కుటుంబం ఆర్థిక సహాయం కోరుతోంది. ఇది వరకు సదానందం గౌడ్ గ్రామంలో కల్లు గీయడం ద్వారా తన కుటుంబాన్ని పోషిస్తూ జీవనాన్ని సాగిస్తున్నాడు. స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయంపై స్పందించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. గ్రామంలోని ఇతర తాటి చెట్లు ఎక్కే కార్మికులకు రక్షణ సామాగ్రి అందించడంపై దృష్టి సాధించాలని గీత కార్మికులు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో విలేకరి మృతి

**లోకేశ్వరం, జూలై 12 (నిఘా న్యూస్):** రోడ్డు ప్రమాదంలో విలేకరి మృతి చెందిన ఘటన శుక్రవారం తానూర్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎల్వి గ్రామానికి చెందిన ఓ విలేకరి గంగ రెడ్డి తన బైక్ పై హంగీర్ల గ్రామం నుండి తన స్వగ్రామానికి వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.





# అధ్వాన్నంగా ప్రభుత్వ పాఠశాల

- మూత్రశాల లేక ఇబ్బందులు పడుతున్న బాలికలు
- పట్టించుకోని పాలకుర్తి ఎమ్మెల్యే
- బిజెపి పాలకుర్తి మండల అధ్యక్షులు దుంపల సంపత్



**పాలకుర్తి, జులై 12 (నిఘా న్యూస్):** పాలకుర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై పట్టింపు లేకుండా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వ్యవహరిస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆరోపించారు. శుక్రవారం పాలకుర్తి మండల బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి పట్టణ కేంద్రంలోని జిల్లా ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో సుమారు 200 మంది బాలికలు చదువుకుంటున్నారని మూత్రశాలలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేద వ్యక్తం చేశారు. మూత్రశాలలు మరుగుదొడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు 10 లక్షలు రూపాయలు ఉన్నప్పటికీ వినియోగించుకోకుండా ఎమ్మెల్యే అసమర్థత చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి పేద విద్యార్థులు అంటే ఎమ్మెల్యేకు ఎందుకు అంత చులకన భావం అని ప్రశ్నించారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వ నిధులను ఉపయోగించుకొని మరుగుదొడ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, మామిళ్ల వెంకన్న, పట్టణ అధ్యక్షుడు పబ్బ సంతోష్, వేల్పుల దేవరాజ్, ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ ఈర్ల రాజు, కరుణాకర్, సోమోజీ, బీజేవైఎం నాయకులు గోనే అమరేందర్ పాల్గొన్నారు.

# ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ సమస్యలు

**బంటుమిల్లి, జూలై 12 (నిఘా న్యూస్):** బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్ నుండి పాత బస్టాండ్ వరకు రోడ్డు ఇరుకుగా ఉన్నందున ప్రయాణికులు వాహనదారులు చాలా ఇబ్బంది పడవలసి వస్తుంది. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. గతంలో పోలీస్ సిబ్బంది ఉండి ట్రాఫిక్ ను క్లియర్ చేసేవారు. గతంలో కంటే ఇప్పుడు వాహనాల రద్దీ పెరిగింది. ఎన్ హెచ్ 216 జాతీయ రహదారి ఏర్పడిన తర్వాత విశాఖపట్టణం, కాకినాడ, బంటుమిల్లి, మచిలీపట్నం, ఒంగోలు, విజయవాడ, బంటుమిల్లి మీదగా గుడివాడ వివిధ పట్టణాలకు వెళ్లే వాహనాలు అధికంగా పెరిగాయి. తద్వారా ప్రయాణికుల సంఖ్య అధికంగా పెరిగింది అందువల్ల బంటుమిల్లి మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ సమస్య అధికంగా పెరిగింది. అది కాక వ్యాపారస్తులు డ్రైనేజీ మార్జిన్ దాటి రేకుల షెడ్లు, ప్లాట్ఫారాలు, కట్టడాలు కట్టి తోపుడుబండ్లు పెట్టినారు. షాపింగ్ చేసేవారు తోపుడుబండ్ల వద్ద టిఫిన్ చేసేవారు ద్విచక్ర వాహనాలు రోడ్డుపై నిలుపుట రోడ్లపై అధికంగా ఆవులు సంచరించుట వలన ట్రాఫిక్ సమస్య మరింత అధికం అయింది. ఈ కారణాల వల్ల గతంలో పలు రకాల ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం కూడా జరిగినది బంటుమిల్లిలో ట్రాఫిక్ కానిస్టేబుల్ లేకపోవటం కూడా ట్రాఫిక్ అంతరాయం కు ఒక కారణమే పోలీసు వారు నిర్లక్ష్యం వీడి దీనిపై దృష్టి పెట్టి రోడ్డుకి ఇరువైపులా ద్విచక్ర వాహనాలు పెట్టకుండా ఎక్కడైనా ఖాళీ ప్రదేశాల్లో పెట్టుకునేలా చర్యలు తీసుకొని తోపుడు బళ్ళు కొంచెం వెనక్కి జరుపుకొని పెట్టుకునేలా చర్యలు తీసుకుంటే చాలావరకు ట్రాఫిక్ సమస్య తగ్గుతుంది. ప్రభుత్వ అధికారులు దీనిపై దృష్టి పెట్టి డ్రైనేజీ దాటి నిర్మించబడిన ప్లాట్ఫారాలు, రేకుల షెడ్లు తొలగింపుపై చర్యలు తీసుకుంటే ట్రాఫిక్ సమస్య చాలావరకు మెరుగు పరిచినట్టేనని వాహనదారులు ప్రయాణికులు భావిస్తున్నారు. ప్రతి బుధవారం సంత రోజు ఈ సమస్య అధికంగా ఉంటుంది. ఒక వాహనం గాంధీ బొమ్మ సెంటర్ నుండి అటువైపు నుండి ఇటు రావాలి అంటే గంటల తరబడి వేచి ఉండవలసి ఉంటుంది. భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు రాకుండా అధికారులు రోడ్డు విస్తరణ పనులపై దృష్టి పెట్టాలని ప్రయాణికులు కోరారు.




### ప్రజా పాలన అంటే...

# ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమా..?

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు



**వనపర్తి, జూలై 12(నిఘా న్యూస్):** ప్రజా పాలన అంటే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి నిర్బంధించడమా అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ప్రశ్నించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో మంత్రుల పర్యటన కారణం చూపి బిజెపి నాయకులను ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం ఎంతవరకు సమంజస మన్నారు. కలెక్టరేట్ లోని రైతు భరోసా, చెల్లింపు విధానాలపై మంత్రుల సబ్ కమిటీ జిల్లా రైతులతో అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు వస్తున్నారని ప్రతిపక్ష పార్టీల నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్న ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు. తెలంగాణ రైతుల ఓట్ల కోసం అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి నేడు సబ్ కమిటీలు, విధివిధానాలు, అభిప్రాయ సేకరణ అంటూ కాలయాపన చేయడం తెలంగాణ రైతాంగాన్ని మోసం చేయడమేనని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా రెండు లక్షల రుణమాఫీ, ప్రతి ఎకరానికి రైతు భరోసా రూ.15 వేలు చెల్లింపు,కౌలు రైతులకు రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు వర్తింపజేయాలని, రైతు కూలీలకు ఏటా రూ.12వేల ఆర్థిక తోడ్పాటు యధావిధిగా ఎలాంటి షరతులు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వం విధివిధానాలు, అభిప్రాయ సేకరణతో ఆటంకాలు, షరతులు ఏర్పరచాలని చూస్తే బిజెపి జిల్లా రైతులను సంఘటితపరచి రైతాంగం తరపున ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో వనపర్తి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి వాకిటి సుదర్శన్, మండల ఉపాధ్యక్షులు కటమోని శ్రీనివాస్ గౌడ్, మండల కార్యదర్శి కోమారి అంజనేయులు తదితరులు ఉన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**బోడుప్పల్, జూలై 12 (నిఘా న్యూస్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్లో కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి ఆధ్వర్యంలో ఐఏసిటి కాలనీ రోడ్ నెంబర్ ఒకటి నుండి బుద్ధ నగర్ 40ఫీట్ రోడ్డు వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సుమారు 32 లక్షల నిధులతో ప్రారంభమైన సిసి రోడ్డు, నూతన డ్రైనేజ్ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి స్వయంగా పరిశీలించి నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని సదరు కాంట్రాక్టులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి మాట్లాడుతూ ఎన్ఐఎన్ కాలనీ, భీమ్ రెడ్డి నగర్ కాలనీ, ఐఏసిటి కాలనీల ప్రజల సౌకర్యార్థం చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామని అన్నారు. అంతేకాకుండా ఐదవ డివిజన్లో 99 శాతం రోడ్డు పనులు పూర్తి చేసి డివిజన్ ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని, ప్రజలకు సరిపడ త్రాగునీరు అందిస్తూ మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బు సత్యనారాయణ, రమేష్ రెడ్డి ఎన్.వెంకటేశం రవిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిలు ఇవ్వద్దు

### డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్



**హన్మకొండ, జూలై 12 (నిఘా న్యూస్):** ఎస్సీ ఎస్టీ కేసులలో స్టేషన్ బెయిలు ఇవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ పోలీసులు నేరస్తులకు స్టేషన్ బెయిలు ఇవ్వడం వలన కేసులు నీరుగారి పోతున్నాయని బెయిలు ఇవ్వకుండా ఆదేశాలు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం హనుమకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను డిబిఎఫ్ ఆధ్వర్యంలో కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు దళిత గిరిజనుల మీద దాడులు దౌర్జన్యాలు హత్యలు హత్యాచారాలు పెరిగిపోతున్నాయని వీటిని అరికట్టవలసిన పోలీసులు ఉన్నతాధికారులు నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు అందవలసిన పరిహారాన్ని సకాలంలో అందించడానికి నిర్లక్ష్యం వహిస్తున్నారని వీటన్నింటి మీద దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల చివరి వారంలో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫారసులను అమలు చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ప్రభుత్వంతో ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, ప్రముఖ ప్రముఖ న్యాయవాది అసైన్డ్ భూమి సమితి (ఏబీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కలకోటి మహేందర్, కేయూ జేఏసీ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, ప్రజాసంఘాల నాయకులు కాడపాక రాజేందర్, మేడ రంజిత్, బైరపాక ప్రశాంత్, మొలుగురి ఆనందం, బాధితులు జింజపెల్లి సుశీల పరంకుశం, శ్రావ్య, దళిత భూ బాధిత రైతులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

**నిర్మల్, జూలై 12 (నిఘా న్యూస్):** కనకాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా గత 12 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించి సారంగాపూర్ మండలం తాంద్ర పాఠశాలకు బదిలీపై వెళ్లిన రమేష్ ను లోకేశ్వరం మండలంలోని గడ్చంద పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రవీందర్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానం జరిపారు. ఈ సందర్భంగా నూతన ప్రధానోపాధ్యాయులు సాయ రెడ్డి మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రమేష్, రవీందర్,తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, అటు విద్యార్థులు,ఇటు ఉపాధ్యాయుల మనసును దోచుకున్న రమేష్, రవీందర్, ఆదర్శనీయులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని విద్యార్థులు కంటతడి పెట్టడం పలువురిని కలచివేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు రవీందర్ కి ఘనంగా సన్మానం జరిపారు. ఈ కార్యక్రమంలో ఎం.వెంకటరమణ, రజిత, అంగన్వాడి సెంటర్ (1)టీచర్ ప్రభ,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడదాం

### మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ వైస్ చైర్ పర్సన్ గోపాల విజయ్ బాబు



**రాజేంద్రనగర్, జులై,12 (నిఘా న్యూస్):** ప్రతి శుక్రవారం నార్సింగి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్,వైస్ చైర్మన్ గోపాల విజయ్ బాబు కమిషనర్ ప్రవీణ్ కుమార్,కౌన్సిలర్లు శుక్రవామ నార్సింగి పట్టణంలోని 18 వార్డుల యందు పర్యటించి పరిసరాల పరిశుభ్రత పై అలాగే వర్షాకాలంలో ప్రభల్లే రోగాలపై ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.ఈ సందర్భంగా వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.నార్సింగి మున్సిపాలిటీలోలో పర్యటిస్తూ ప్రతి ఇంటి పరిసర ప్రాంతాలను పరిశీలించి టైర్లు కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ సామాగ్రి మట్టికుండలలో నిలిచిన నీటిని తొలగించారు.బోనాల లక్ష్మి అనే వృద్ధురాలు తన ఇంటి బయట ఉన్న సంపుని పరిశుభ్రంగా ఉంచడం గమనించి ఆమెని అభినందించారు. అందరూ ఇలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కాలనీలో బస్తీలు ప్రధాన రహదారులపై ఈఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలలో ఆయా వార్డుల కౌన్సిలర్లు వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది జవాన్లు ఆశా వర్కర్లు అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## బుద్వేల్ గ్రీన్ సిటీలో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ గుట్టు రట్టు

### 15 లక్షల విలువైన అల్లం పేస్ట్ స్వాధీనం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ ఓ టి పోలీసులు



**రాజేంద్రనగర్, జులై 12(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి బుద్వేల్ గ్రీన్ సిటీ లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న పరిశ్రమ పై సైబరాబాద్ ఎస్ఓటి పోలీసుల దాడి చేశారు.రూ. 15 లక్షల విలువైన 7.3 టన్నుల అల్లం వెల్లుల్లి పేస్ట్ ను స్వాధీనం చేసుకున్నారు. బుద్వేల్లోని గ్రీన్ సిటీలో గోప్యంగా అప్న ఎంటర్ప్రైజెస్ అనే పేరుపై అమీర్ నిజాన్ ఫ్యాక్టరీని నిర్వహిస్తున్నారు. అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీలో సింథటిక్, కలర్స్,యాసిడ్స్, ప్రమాదకర రసాయనాలు వాటర్ వాడుతున్నట్లు అధికారులు నిర్ధరించారు. శాంపిల్ సేకరించి ఫుడ్ సేఫ్టీ పరీక్షలు నిర్వహించేందుకు పంపినట్టు అదికారులు తెలిపారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com